నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 19 ఫిబ్రవరి 2025
పేజీలు 8



## ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే**

**అర్ధవీడు ప్రజాదర్బార్‌లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**

వివరాలు 8లో

# మనోధైర్యంతో క్యాన్సర్‌ను జయిద్దాం

- తొలిదశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే విజయం సాధ్యం
- రాష్ట్రంలో క్యాన్సర్ మరణాల నియంత్రణకు స్క్రీనింగ్ పరీక్షలు
- 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి
- నాదీ క్యాన్సర్ బాధిత కుటుంబమే: వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌యాదవ్
- ఏడుగుండ్లపాడులో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, స్క్రీనింగ్ పరీక్షలు
- ధైర్యంగా క్యాన్సర్‌ను జయించాను: సినీనటి గౌతమి
- ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
- ప్రజల్లో అవగాహన పెరగాలి: ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్







మద్దిపాడు, మేజర్‌న్యూస్: సరైన అవగాహన, సత్వర వైద్యంతో క్యాన్సర్‌ను జయించవచ్చని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. ఈ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు, బహిరంగ సభలో సినీనటి, లైఫ్ ఎగెయిన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు గౌతమితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులను ఎదుర్కోవటం నేడు పెద్ద సవాలుగా మారిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాల్లో 17 శాతం క్యాన్సర్‌కు సంబంధించివే అన్నారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి సంతకాలు చేసిన రెండు ఫైళ్లలో ఒకటి క్యాన్సర్‌కు సంబంధించినది కాగా, మరొకటి ఆర్.బి.ఎస్.కేకు సంబంధించిన ఫైలు అని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మూడు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని గత ఏడాది నవంబర్ 14న ప్రక్రియ ప్రారంభించామన్నారు. నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వారము (సర్వైకల్) క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆరు నెలల్లో 4.7 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా,

మిగతా 8లో



## త్వరలో కొండేపి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు శస్త్రచికిత్సలు

### ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### ఆసుపత్రిని సందర్శించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

కొండేపి, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం పేదల వైద్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కొండపిలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి ఆస్పత్రిలోని అన్ని వార్డులు తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో పలు రికార్డులు పరిశీలించి, అక్కడ అందుతున్న సేవల గురించి మంత్రి రోగుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగిన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల వైద్యం ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంత ఖర్చు నైనా భరిస్తోందని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అం దించాలన్నారు. కొండపి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన పరికరాల్ని సమకూర్చి త్వరలోనే ఇక్కడే ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల ప్రజలపై ఆర్థిక

మిగతా 3లో





## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

### ఎమ్మెల్యే దామచర్ల దంపతుల ప్రత్యేక పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని కమ్మపాలెంలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, నాగసత్యలత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘నక్ష భూమి’ సర్వే లక్ష్యాన్ని చేరుకోవాలి

### భూహక్కుదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా సమాచారం నిక్షిప్తం

### ‘నక్ష భూమి’ సర్వే ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రూపొందించిన ‘నక్ష భూమి’ సర్వే లక్ష్యాన్ని అధిగమించాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఒంగోలు నగరపాలసంస్థ ఏర్పాటు చేసిన నక్ష ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ వారు పట్టణ భూ రికార్డులను ఆధునీకరంచడం లక్ష్యంగా నక్ష (నేషనల్ జియా స్పేషియల్ నాలెడ్జ్ - బెస్ట్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) కింద భారతదేశంలోని 152 నగరాలు, పట్టణాలను ఎంపిక చేశారన్నారు. అందులో భాగంగా ఏపి నుంచి 10 పట్టణ స్థానిక సంస్థలను ఎంపిక చేయబడ్డాయని, వాటిలో ఒంగోలు నగరపాలకసంస్థ ఒకటి అన్నారు. కేంద్రం నుంచి ఈ స్కీం కింద సుమారుగా రూ. 30 కోట్ల నుండి 40 కోట్ల నిధులు వస్తాయని, దాని ద్వారా నగరంలోని అన్ని ఇళ్ళను డిజిటల్ సర్వే చేసి నిక్షితమైన సమాచారాన్ని ఉంచడానికి ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఒక ఇంటికి ఆస్తి పొన్ను వ్యత్యాసం ఉంటుందని అసమానతలు తొలిగేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. భూ సర్వే, రీ సర్వే జరిగే విధంగా నగరాల్లో కూడా ఇలాంటి సర్వేలు నిర్వహించి దాని ద్వారా భూ హక్కుదారులకు ఎలాంటి సమస్యలు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇది నేషనల్ డిజిటల్ గ్రాఫికల్ క్లాసిటీ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హేబినేషన్ కింద కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని, దీనివల్ల పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరం మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## బిడబ్ల్యూఐసిలో ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం లోని ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఎడ్యుకేషనల్ సొసైటి సెక్రటరీ మానం నాగేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, సజ్జా హేమలత,బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షు లు బాల నారాయణ, ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయు లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో దంత వైద్య పరీక్షలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు టి.ఎం. రావు హైస్కూల్లో మాచర్ల వెంకటేశ్వరరావు మరియు సిబార్ దంత వైద్యశాల వారి సంయుక్త సహకారంతో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు మొత్తం 300మందికి దంత పరీక్షలు మరియు పేస్టు,బ్రష్ లు పంపిణీ చేయడమే గాక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామకోటేశ్వరరావు, కోఆర్డినేటర్ సిహెచ్ వి ఉమామహేశ్వరరావు, డాక్టర్ ద్వారకానాథ్, సిబార్ డాక్టర్ గార్లపాటి రూపాదేవి,సిబ్బంది బిఎఫ్ ఏ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు,పి శివప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: శాసనమండలిలో పట్టభద్రుల స్థానానికి రాజకీయాలకు అతీతంగా ప్రజాగొంతుకగా ఉన్న పిడిఎఫ్అభ్యర్థికేఎస్.లక్ష్మణరావు ను గెలిపించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం రేపల్లె పట్టణంలో పలు ప్రభుత్వ,ప్రవేటు ఆఫీసులు విద్యాసంస్థల్లో ప్రజాసంఘాలు కేఎస్ లక్ష్మణరావు గెలిపించాలని ఐద్వా రాష్ట్రకార్య దర్శి డి.రమాదేవి ఆమె కోరారు. స్యూ కాస్క్రమంలో వివిధ ప్రజాసంఘాలు నాయకులు, సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్,ఎస్ఎఫ్ఐ నాయకులు వై. నవీన్,పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై. కిషోర్, డివైఎఫ్ఐ, సిఐటియు నాయకులు బివిఎల్ కే ప్రసాద్,కేవెం కట్,కే.ఆశీర్వాదం,కే. రమేష్,డి.ఆగస్టిన్, కేవీ.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలి



నగరం, మేజర్‌న్యూస్: ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి బలపర్చిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలంటూ మండల పరిధిలోని పెద్దవరం, తోటపల్లి, జిల్లేపల్లి, కొలగానివారిపాలెం గ్రామాల్లో మంగళవారం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం లో స్థానిక మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం: పి.యర్రయ్య

### ఒకటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి పి.యర్రయ్య. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్స్, సిబ్బంది నియామకం చేస్తున్నామన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసి వాటన్నింటిలోను పరీక్షల నిఘా కొరకు సీసీ కెమెరాలను పెడుతున్నారు. ఈ కెమెరాల ద్వారా జిల్లా పరీక్షల నిర్వహణ కేంద్రం వద్ద పరీక్ష కేంద్రాల వీడియో రికార్డ్ అవుతుంది.

**విద్యార్థుల సెల్‌ఫోన్‌కు హాల్‌టికెట్**

ఇంటర్మీడియట్ పరీక్షల హాల్ టికెట్స్ నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌లకు వెళ్లేలా ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించింది. ఈ నెల 20 నుంచి విద్యార్థుల సెల్‌ఫోన్‌లో వాట్సాప్ నుంచి హాల్ టిక్కెట్ పొందవచ్చు. విద్యార్థికి సెల్‌ఫోన్ లేకపోతే వారి తల్లిదండ్రుల ఫోన్‌లో వాట్సాప్ నుంచి హాల్ టికెట్ పొంద వచ్చు. ఇప్పటికే హాల్‌టికెట్ జారీపై చర్యలు తీసుకు న్నారు. గతంలో ఇంటర్ విద్యాసంస్థల విద్యార్థులు ఫీజులు పెండింగ్‌లో ఉందనే నెపంతో హాల్‌టికెట్ ఇవ్వ డంలో ఇబ్బం దులు పెట్టేవారు. అలాంటివి జరగకుండా కొత్త విధానాన్ని బోర్డు తీసుకువచ్చింది.

**జిల్లాలో 19219 మంది విద్యార్థులు**

జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు వీటి నుంచి ఈ ఏడాది ప్రథమ సంవత్సరం పరీక్షలకు 10838 ద్వితీయ సంవత్సరం 8381 మొత్తం 19219 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాను న్నారు.

**పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు**

1 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియెట్ పరీక్షలకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇంటర్ అధ్యాపకులతోపాటు ప్రభుత్వ పాఠశాలలోని సెకండ్ గ్రేడ్ టీచర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. వీరందరిని పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా నియమిస్తారు.

**కలెక్టర్ ఆదేశానుసారం ఆర్టీసీ బస్సులకు ముందస్తుగా సమాచారం**

ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీకి ముందస్తు సమాచారం ఇచ్చారు. ప్రతి పరీక్షా కేంద్రానికి బస్ సౌకర్యం ఉండాలని సమయానికి విద్యార్థులను చేర్చేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పరిశుభ్రత ఏర్పాట్లు మునిసిపాలిటీలకు, పంచాయతీలకు అప్పగించారు. తాగునీరు, పరీక్ష గదులలో విద్యార్థి సౌకర్యా ర్థంలో హెల్త్ సౌకర్యం కల్పిస్తారు. పరీక్ష కేంద్రాల వద్ద టాయిలెట్స్ ఉండేలా చూడాలని ఆదేశాలు వెళ్లాయి.

**19న (నేడు)ముగియనున్న ప్రాక్టికల్స్**

ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ ఈ నెల 19న ముగుస్తున్నాయి. 10న మొదలైన ప్రాక్టికల్స్ పది రోజులగా జరుగుతున్నాయి. 49 సెంటర్లలో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు. రెండు సెషన్లలో జరుగుతున్న ప్రాక్టికల్స్ నేటితో ముగియనున్న అని తెలిపారు.

# స్ప్రింగ్ బోర్డు విద్యార్థులకు బహుమతులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు లోని పి వి ఆర్ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించిన ప్రకాశం బాలోత్సవము ద్వితీయ పిల్లల పండుగ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 5 వేల మంది విద్యార్థులు తమ నైపుణ్యాలను కనబరిచేందుకు పోటీ పడ్డారు. ఈ పోటీల్లో స్ప్రింగ్ బోర్డు స్కూలు మరియు ఇండో హై స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఎస్సే రైటింగ్ మరియు స్పెల్ బీ పోటీల్లో అస్మా తబస్సుం మొదటి బహుమతి గెలుపొందగా, మెమరీ టెస్ట్ పోటీల్లో జహియ అంజుం, ఈనోష్ మరియు మాన్విత్ కార్తీ ద్వితీయ బహుమతి గెలుపొందారు. విజేతలను అభినందించడానికి నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్ తనయుడు నంద్యాల జిల్లా టీడీపీ యువనాయకులు ఎన్ఎండి .ఫిరోజ్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతీ పోటీలలో పాల్గొనాలని, తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, పిల్లలు మొబైల్ ఫోన్ వాడకం తగ్గించి బాగా చదివి రాబోయే పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ డా. జె. వి. నారాయణ మాట్లాడు తూ విద్యార్థులకు బహుమతులు అందించి వారిని ప్రోత్సహించడానికి విచ్చేసిన ఎన్ ఎం డి ఫిరోజ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే సంవత్సరం మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చైతన్య, ప్రిన్సిపల్ శ్వేత, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రతి అంగన్వాడీ కార్యకర్త చిన్న పిల్లలను చిన్న వయసులోనే చదువు పట్ల మక్కువ నేర్పించాలని బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఆర్.సురేష్ సూచించారు. మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి.ఈ. ఓ సురేష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సి.డి.పి.ఓ.సుచిత్ర మాట్లాడుతూ శిక్షణలో భాగంగా మొదటి విడతగా మూడు రోజులపాటు 20 వ తారీఖు వరకు రేపల్లె మండలం నందు మున్సిపల్ హై స్కూల్ 3 వ వార్డ్ నందు, 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, షిరిడి సాయి మున్సిపల్ హై స్కూల్ రేపల్లె నందు, 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, రెండు బ్యాచ్ లలో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం కు హాజరు అయినారు.

**శిక్షణ కార్యక్రమం లో భాగంగా నేర్చుకున్న అంశాలు**

అంగన్వాడీ లలో ఆట - ఆధారిత అభ్యాసన, పిల్లల అభ్యాస నలో తల్లితండ్రులు కమ్యూనిటీ భాగస్వామ్యం, సమ్మిళిత విద్యావిధానాలు అంగన్వాడీ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు అంశాలు గురించి వివరించినట్లు సిడిపిఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ - కె రత్న శ్రీధర్, హెచ్ఎం పుల్లారావు, డీఆర్పీలు, ఎస్జిటి సురేష్, ప్రభాకర్, సూపర్వైజర్ శివ జ్యోతి, పాల్గొన్నారు.

# ఆయా'ల పనితీరుతోనే ప్రభుత్వానికి, కార్యకర్తకు మంచిపేరు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆయా'ల పనితీరుతోనే ప్రభుత్వానికి, కార్యకర్తకు మంచి పేరు వస్తుందని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. కాకానిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలవద్ద రెండు విభాగాలుగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా శిబిరం మంగళవారం ప్రారంభమైంది. తొలిరోజు శిక్షణను ఎంఈఓ లు గంగాధర్ రావు, సుధాకర్ రావు ప్రారంభించగా ఎంపీడీవో సింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 'ఆయా'లపాత్ర సక్రమంగా ఉంటే ప్రభుత్వానికి, కార్యకర్తకు మంచి పేరు వస్తుందన్నారు. కేంద్రం వద్దకు వచ్చిన చిన్నారిని ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం మూడున్నర గంటల వరకు ఉంచుకోవాలన్నారు. తల్లిదండ్రుల్లో భరోసా కల్పించినపుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులు ఎవరూ మధ్యలో చిన్నారులను ఇళ్లకు తీసుకెళ్లరన్నారు. సమయ పాలన, పౌష్టికాహారం, పాలు, గుడ్డు వంటివి అందిస్తున్నట్లయితే చిన్నారులు ఎక్కువ సేపు కేంద్రం వద్దనే ఉంటారన్నారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు, పొడపాటి కృష్ణారావు, ధనలక్ష్మి, రమణారెడ్డి, సూపర్వైజర్లు రమాదేవి, ఇందిరమ్మ తోపాటు తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్రాధ్యక్షురాలు గద్దం అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో ఆక్రమణలు తొలగింపు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు కాలేజీ రోడ్డులో పంచాయతీ స్థలములో ఉన్న ఆక్రమణలను మంగళవారం పంచాయతీ అధికారులు తొలగించారు. కాలేజీ రోడ్డులో బ్యాంకు, పశువైద్యశాల, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలకు ఇబ్బందిగా ఉండటంతో అధికారులు ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. కాలేజీ రోడ్లో టిఫిన్ సెంటర్లు భోజనం సెంటర్లు ఉండటం వలన ట్రాఫిక్ ఎక్కువ ఉందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల పరిధిలోని 216 జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్ తో ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం భట్టిప్రోలు లో చోటుచేసుకుంది. భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య కోనేటిపురం గ్రామం వైపు నుంచి స్కూటీ మీద వస్తున్న మురాల పాములు(70)అను అతను హైవే దాటి 100 మీటర్లు ముందుకు వచ్చేసరికి తన వెనుకగా హైవే నుండి వస్తున్న గుర్తుతెలియని మోటార్ సైకిల్ డ్రైవరు అతివేగంగా వచ్చి పాములు స్కూటీని గుద్దుటవలన పాములు కింద పడిపోయాడు. సంఘటనలో పాములు తల భాగంలో రక్త గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య అభివేలు ఇచ్చిన ఫిర్యాదుమేర ఎస్ఐ కేసు నమోదు చేసి, శివ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మార్కపురం లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఎస్ ఎస్ ఎన్ టోర్నమెంట్ లో ప్రతిభ కనపరచారు. ఎస్ వి కె పి కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలలో తృతీయ బహుమతి గెలుచు కున్నారు అని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు తెలియజేసారు. ఈ సందర్భంగా విజేతలు కెప్టెన్ సుబ్బు మరియు టీం సభ్యులను, ఫిజికల్ డైరెక్టర్లు జయరావు, విక్రమ్, కోచ్ పోలయ్య లను కళాశాల సాంకేతిక సలహాదారు మరియు మాజి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అభినందించారు.మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని కోరారు . ఈ సందర్భంగా విజేతలకు 5000 రూపాయల నగదు బహుమతి ని అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతు లు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జి.బి.ఎస్ వ్యాధి పట్ల ప్రజలకు విరివిగా అవగాహన కల్పించండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధి నివారణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు తెలిపారు. గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధి వ్యాప్తిపై మంగళవారం అధికారులతో స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాణాంతకమైన గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధికి జిల్లా వాసులు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడంతోనే వ్యాధి వస్తుందని చెప్పారు. వ్యాధి లక్షణాలు గుర్తించడంపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి సోకినట్లైతే మూడు రోజులపాటు తగ్గకుండా జ్వరం వస్తుందని, తీవ్రమైన నీరసం, డయేరియా, పక్షవాతం, నరాలు సచ్చుపడటం, కాళ్ళ వేళ్ల దగ్గర నుంచి స్పర్శ క్రమేపి కోల్పోవడం వంటివి సంభవిస్తాయన్నారు. లక్షణాలు కనపడిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. బ్యాక్టీరియా సోకిన వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రత్యేక వైద్యం అందిస్తుందని కలెక్టర్ చెప్పారు. గుంటూరు జి జి హెచ్ లో ప్రత్యేక కేంద్రం, ప్రకాశం జిల్లా ఒంగోలు రిమ్స్ లో ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య కార్డు పై మంగళగిరిలోని నిమ్స్, ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేసే తాగునీటిని మరింతగా శుభ్రపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, ఆహార పదార్థాలు తీసుకోరాదని సూచించారు. బాగా కాచి, వడకట్టి, చల్లార్చిన నీటినే తాగాలని గ్రామాల్లో బీటా టామ్ టామ్, మైక్ లు, మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెరువులలో తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చెరువుల దగ్గర నుండి త్రాగు నీటిని ప్యూరిఫైయర్ చేసే ప్రదేశం వరకు నీటిని తరలించే కాలువలలో మృత కళేబరాలు, మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంకులను పూర్తిగా ఎండబెట్టి వాటిని క్లోరినేషన్ చేసిన తర్వాత నీటిని నింపాలని అధికారులకు ఆయన సూచించారు. చెరువుల దగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎస్ ఈ రూరల్ వాటర్ సప్లై అనంత రాజు, బాపట్ల, చీరాల,అద్దంకి, రేపల్లె మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం







**ఏపి జేఏసి అమరావతి మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్:మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏపి జేఏసి అమరావతి మహిళా విభాగం నిరంతరం పని చేస్తుందని రాష్ట్ర అధ్యక్షురాలు పి.లక్ష్మీ తెలియజేశారు. ఒంగోలులోని ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యాలయంలో జరిగిన ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సారధ్యంలో మహిళా విభాగం పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న చోట మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వంలో మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులను రెండు సంవత్సరాలకు పొడిగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి తమకు రావలసిన 25 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు అరియర్స్, డిఎ, పిఆర్, ఐఆర్ వంటి వాటిని సకాలంలో అందించేలా చూడాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 21 జిల్లాలలో మహిళా కమిటీలను ఏర్పాటు చేశామని అందులో భాగంగా ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, కనిగిరి, ఒంగోలు, ఒంగోలు అర్బన్ డివిజన్లో మహిళా కమిటీలను నేడు నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లాలో మహిళా ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని జిల్లా అధ్యక్షులు జయలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డివిజన్ కమిటీ సభ్యులతో రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవితో పాటు ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్షులు పి.మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, ఏపీఆర్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వాసుదేవరావు, కోశాధికారి ఉతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు సాయితో పాటు పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# బంగాళదుంపతో శానిటరీ ప్యాడ్స్

### క్విస్ విద్యార్థుల ప్రాజెక్ట్‌కి మొదటి బహుమతి

### యువ ఉత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ

### సైన్స్ మేళా ఈవెంట్‌లో విద్యార్థులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్రం - ప్రకాశం జిల్లా శాఖ వారు నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సవ్ ఇండియా 2047 కార్యక్రమాన్ని ఒంగోలులో నిర్వహించారు. ఆ కార్యక్రమంలోని సైన్స్ మేళా విభాగంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ డిపార్ట్‌మెంట్‌కి చెందిన గొనుగుంట లక్ష్మీ, పొన్నాపల్లి లక్ష్మీ హారిక, పచ్చిపులుసు పృథ్వీ మొదటి బహుమతి సాధించారు. పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండేలా బంగాళదుంపను ఉపయోగించి శానిటరీ ప్యాడ్స్ తయారు చేసి ప్రదర్శించారు.

ఆ ప్రాజెక్ట్‌ని మెచ్చుకున్న న్యాయనిర్ణేతలు వారిని అభినందించి, మొదటి బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా బహుమతి సాధించిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత కళ్యాణ్ డాక్టర్ నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.శ్రీగాయత్రి అభినందించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను, ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ సి.హెచ్. హిమబిందును, ప్రాజెక్ట్ మెంటార్ డాక్టర్ షేక్షా వలిని ప్రిన్సిపల్ వై.వి. హనుమంతరావు అభినందించారు. భవిష్యత్తు లో ఇలాంటి మరిన్ని విజయాలు సాధించా లని ఆయన ఆకాంక్షించారు. పీరియడ్స్ వచ్చి నప్పుడు మహిళలు ఇబ్బందులు పడుతుం టారని, ఓవర్ ఫ్లో అయ్యి ఇబ్బందులకు గురవుతారని, అలాంటి ఇబ్బందులను కూడా మా ఈ ప్రాజెక్ట్ ద్వారా తీర్చేవిధంగా టెక్నాలజీని ఉపయోగించి ప్రాజెక్ట్ రూపొందిస్తున్నట్లు విద్యార్థులు తెలియజేశారు. ప్రాజెక్ట్ కోసం సహకరిస్తున్న కాలేజి యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఈదర గ్రామంలో ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలుఅయిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం మేరకు మండలంలోని రమణారెడ్డి వారి పాలెం గ్రామానికి చెందిన గోపనబోయిన ఆదినారాయణ ద్విచక్ర వాహనంపై ఈదర నుండి స్వగ్రామం వెళుతుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి రోడ్డుపై పడ్డాడు. ఈ ప్రమాదంలో అతని కాలికి తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలు ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## త్వరలో కొండేపి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు శస్త్రచికిత్సలు



**మొదటి పేజీ తరువాయి** భారం తగ్గి జరుగుమల్లి, కొండపి, మర్రిపూడి మండలాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. ఆసుపత్రిలో చిన్నపిల్లల వార్డు ఏర్పాటు చేస్తామని, రోగుల బెడ్ల వరకు ఆక్సిజన్ సప్లయి కూడా అందిస్తామన్నారు. గుండెపోటుకు ఈ ఆస్పత్రిలోనే వైద్యులు ప్రథమ చికిత్స అందించేందుకు అన్ని పరికరాలు ఉన్నాయని, గుండెపోటుకు గురైన వారు సుదూర ప్రాంతాలకు వెళ్లేముందు ఇక్కడికి వచ్చి ప్రథమ చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి థియేటర్ లైటును ఉచితంగా అందజేసిన రమేష్ సంఘమిత్ర ఆసుపత్రి యాజమాన్యానికి మంత్రి అభినందనలు తెలిపారు. జీబీఎస్ వ్యాధి కొత్తగా వచ్చింది కాదని, దీనిపై ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఈ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, ఎవరికైనా జీబీఎస్ లక్షణాలు కనిపిస్తే వైద్యులు వెంటనే జీజీహెచ్‌కి పంపించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు.

## గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు :ఎస్ఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో సోమవారం రాత్రి గ్రామంలో బసపేసి సమావేశం నిర్వహించిన ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు వేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామాల్లోని గేదెలను రహదారుల వెంబడి వదిలివేసి రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ప్రతి ఒక్క యజమాని గేదెలను కాచుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందన్నారు. గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో క్విస్ విద్యార్థుల ప్రతిభ

### కరాటే, కుమిటేలో పతకాలు – అభినందించిన యాజమాన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కర్నూలు రోడ్డులోని క్విస్ హైస్కూల్ విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్-2025 పోటీల్లో పతకాలు సాధించారు. బాపట్ల జిల్లా అద్దంకిలో జరిగిన పోటీల్లో పాల్గొన్న ఎం.యేసన్న కుమిటేలో బంగారు పతకం, కరాటేలో వెండి పతకాన్ని సాధించాడు. కే.జయంత్ కరాటేలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం అందుకున్నాడు. శుభశ్రీ దాస్ కరాటేలో బంగారు పతకం అందుకున్నాడు. ఇక ఇదే పోటీల్లో పాల్గొన్న మహేంద్రకుమార్ కరాటేలో ద్వితీయ బహుమతి, అభయ్ తారక్ కరాటేలో తృతీయ బహుమతి సాధించాడు. క్రీడల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.శ్రీగాయత్రి అభినందించారు. విద్యార్థుల మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. క్విస్ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో కూడా అద్భుతమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కరాటే మాస్టర్ డిఎస్ కుమార్‌ని, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించిన ఎమ్మెల్యే వేగేశన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం పిట్టలవానిపాలెం మండలం చందోలు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఓటర్లతో కలిసి ఆలపాటి రాజా కి పట్టభద్రుల ఎన్నికలలో తమ మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత, బిజెపి నాయకులు కరిముల్లా, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, చందోలు గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్, తెలుగుదేశం పార్టీ నాయకులు నియాజీ, పిట్టలవానిపాలెం మహిళా అధ్యక్షురాలు గ్లోరి యానెట్ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో దృష్టిలోపాన్ని జయించవచ్చు: కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యార్థులు దృష్టి లోపాలు రాకుండా చిన్నప్పటి నుండి పౌష్టిక హారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనతను తగ్గించడానికి ఐరన్ మాత్రలను విద్యార్థులు తీసుకోవాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులు చదువుకునేటప్పుడు సరైన వెలుతురు ఉన్నచోట కూర్చుని చదువుకోవాలన్నారు. ప్రతిరోజు నిద్రలేచిన వెంటనే విద్యార్థులు కళ్ళు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తహసిల్దార్ సలీమా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు పథకాలపై అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఖాతాదారులు ప్రజలు సహకరించి కెనరాబ్యాంకు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కెనరాబ్యాంక్ అధికారులు అన్నారు. మంగళవారం కెనరాబ్యాంక్ ఖాతాదారులకు అందిస్తున్న సేవలు పథకాలు వడ్డీలపై మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక శాఖాకార్యాలయంలో అధికారులు కేక్ కటింగ్ చేశారు. అనంతరం కెనరాబ్యాంకు అందిస్తున్న సేవలు ఋణాలు పథకాలు గురించి పట్టణంలో ప్రదర్శన నిర్వహించి వ్యాపారవర్గాలకు కరపత్రాలు పంచి కెనరాబ్యాంకు వ్యాపారాభివృద్ధికి సహకరించాలని వ్యాపారస్థులను కోరారు. అనంతరం బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ కెనరా బ్యాంక్ ఇప్పుడు గృహఋణాలు, బంగారంపై ఋణాలు, ఇతర ఋణాలు ఖాతాదారులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సులభతరమైన వడ్డీతో అందిస్తున్నట్లు అదేవిధంగా ఖాతాదారులకు మెరుగైన మరింత సేవలు అందించడమే లక్ష్యంగా కెనరాబ్యాంకు సిబ్బంది పనిచేస్తున్నట్లు ఖాతాదారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు కెనరాబ్యాంక్ అభివృద్ధికి సహకరిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనరాబ్యాంక్ ఒంగోలు ఆర్ఓ అధికారులు సునీల్, హరీష్, స్థానిక బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సంజయ్ కుమార్, మేనేజర్ సతీష్, అసిస్టెంట్ మేనేజర్లు ఇమ్మానియేల్, శైలేంద్ర, నరేష్ నౌషీర్, సిబ్బంది గురుమూర్తి పలువురు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్జీలను ఎంతవరకు పరిష్కారం చేశారని తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులును అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం కాని వాటిని సాధ్యమైనంత వరకు రికార్డులన్నీ పరిశీలించి సక్రమమైన అర్జీదారులు సమస్యను పరిష్కరించాలని తెలిపారు. రైతుల వివరాలు, వారి భూమి వివరాలు, సర్వే నెంబర్లు ఆన్లైన్‌లో నమోదు చేయటం వంటివి ఎక్కడ తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనాథ్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రీసర్వే సక్రమంగా నిర్వహించాలి: కలెక్టర్ అన్సారియా



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న రీ సర్వేను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మండలంలోని కొణిజేడు గ్రామంలో మంగళవారం భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఎన్ని బృందాలు భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే భూముల రీ సర్వే పనులు ఎంత శాతం జరిగించారని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. భూ సర్వే సక్రమంగా నిర్వహించిన వారి వివరాలను రికార్డులలో భద్రపరచాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా భూ సర్వే కార్యక్రమాన్ని అనుకున్న లక్ష్యాలను సాధించి విజయవంతం చేయాలని రెవిన్యూ అధికారులకు ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో ముఖా ముఖి మాట్లాడి రైతులు ద్వారా భూ సర్వే ఎలా కొనసాగుతుంది అని తెలుసుకుని, రెవెన్యూ అధికారులకు భూ సర్వేకు సంబంధించి పలు సూచనలు , సలహాలు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు, మండల సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది, రీ సర్వే బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఘనంగా నిర్వహించాలి





- భక్తులకు అన్ని వసతులు కల్పించాలి
- 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం భైరవకోనలో అన్నిశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యేను ఇతర అధికారులను సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం క్యూలైన్లు, వాహనాల పార్కింగ్, జలపాతం వద్ద ఏర్పాట్లు, దేవస్థానం ఆవరణలో భక్తులకు దర్శన సౌకర్యాలు, తాగునీటి వసతి, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలనిసూచించారు. అదేవిధంగా భైరవకోనను మంచి పర్యాటక కేంద్రంగా శైవక్షేత్రంగా సుమారు 2కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులుచేసి రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తానని భైరవకోన ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేదించి కాటన్ సంచులను ఉపయోగించాలని భైరవకోన అభివృద్ధికి అన్నిశాఖలకు చెందిన అధికారులు సమిష్టిగా కృషిచేయాలని రాష్ట్రప్రభుత్వం పర్యాటకశాఖ ద్వారా అధిక నిధులు మంజూరుకు ప్రతిపాదనలు చేసినట్లు త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి సందర్భంగా వచ్చు వేలాదిమంది భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించి శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మహాశివరాత్రి గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీవో జి.కేశవర్ధనరెడ్డి, డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, డియల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలి









పామూరు, మేజర్‌న్యూస్: ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో అక్షర విద్యా సంస్థల 15వ వార్షికోత్సవం కదిరి సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. అక్షర విద్యా సంస్థల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మారుమూల ప్రాంతం పామూరు పట్టణంలో అక్షర కళాశాలను స్థాపించి నాటి నుంచి నేటి వరకు మంచి ఫలితాలు సాధించి కళాశాల పేరులో రాష్ట్రస్థాయిలో తీసుకురావడం అభినందనీయమని ఈ సందర్భంగా అక్షర విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావును అభినందించారు. జీవితంలో ప్రతి ఒక్కరికి విద్య, ఉద్యోగం, అత్యంత అవసరం అన్నారు. విద్యార్థుల ఆలోచనలు ఎల్లప్పుడూ లక్ష్యసాధన వైపే ఉండాలన్నారు. సమాజంలో ఉన్నత స్థానాలను అలంకరించిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపాధ్యాయులతో పాటు పోషకులు కూడా తమ వంతు సహకారం అందించారు.

# సెయింట్ ఆన్స్‌లో ముగిసిన పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ క్రీడలు





వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో జె.యన్.టి.యుకె కాకినాడ పవర్ లిఫ్టింగ్, బాడి బిల్డింగ్ (పురుష, స్త్రీలు) ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్, యునివర్సిటి టీం సెలక్షన్స్ విజయవంతంగా ముగిసినట్లు ఆ కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. జె.యన్.టి.యు.కె కాకినాడ వెయిట్ లిఫ్టింగ్ (పురుషులు, స్త్రీలు) ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ మరియు యునివర్సిటి టీం సెలక్షన్ 18తేదీ మంగళవారం విజయవంతముగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.జగదీశ్ బాబు మాట్లాడుతూ శారీరిక ఆరోగ్యమునకు కృషి చేసినట్లైతే మానసిక ఆరోగ్యము ధృడముగా ఉంటుందని దానికి తగిన విధంగా ప్రతిరోజు సాధన చేయవలసినదిగా కోరారు. పవర్ లిఫ్టింగ్ వలన శారీరకముగా ధృడముగా ఉంచుకోవచ్చునని తెలిపారు. ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్లో పాల్గొనే విద్యార్థులకు వసతి, భోజన ఏర్పాట్లు చేసినట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు, జె.యన్.టి.యుకె స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ అన్నం శ్రీనివాస రావు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి జె.యన్.టి.యుకె స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి నుండి జి.శ్యామ్ కుమార్ విచ్చేసినట్లు తెలిపారు. వివిధ కేటగిరిలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డా.సి.సుబ్బారావు (అక్రిడిటేషన్), ఆర్.వి.రమణ మూర్తి (అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్), వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి 8న జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**– జడ్జి కె.భరత్ చంద్ర –**

కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర అన్నారు. ఈ మేరకు జడ్జి మాట్లాడుతూ మార్చి 8న కనిగిరి కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో రాజీకి అనుకూలమైన సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్ కేసులను ఇరుపార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చున్నారు. పోలీసులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్‌లు దీనిపై కక్షిదారులకు అవగాహన కలిగించాలని సూచించారు.

## డయాలసిస్ కేంద్రం ఆధునీకరణకు రూ.50వేలు విరాళం




కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్యశాలలోని డయాలసిస్ కేంద్రం ఆధునీకరణకు కనిగిరి పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ రూ.50 వేలు విరాళాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మంగళవారం అందజేశారు. ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం డయాలసిస్ కేంద్రం అభివృద్ధికి విరాళం అందజేసిన దాత అబ్దుల్ ఖాదర్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

## ఎంపి మాగుంటను పరామర్శించిన బెల్లంకొండ కళాశాల అధినేతలు



పొదిలి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి చెన్నై హాస్పిటల్ లో బైపాస్ సర్జరీ చేయించుకుని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో మంగళవారం ఒంగోలులోని మాగుంట శ్రీనివాసరెడ్డి పార్టీ కార్యాలయంలో కంబాలపాడు బెల్లంకొండ కళాశాలల అధినేత బెల్లంకొండ శ్రీనివాసులు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మిలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా మాగుంట యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు తీసుకుంటూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంక టేశ్వర్లుని మర్యాద పూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ గిద్దలూరు నియోజకవర్గ సమస్యలను వివరిం చారు. కలెక్టర్ స్పందించి ఖచ్చితంగా నా సహాయం నా సొంత ఊరికి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.

# మహావిష్ణు అవతారంలో గరుడ వాహనంపై కృష్ణభగవాన్ భక్తులకు దర్శనం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం గజ వాహనంపై భక్తులకు స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కరరావు పర్యవేక్షణలో ఈ సంవత్సరం ఉభయ దాతలు కి.శే. పార్లపల్లి గాలయ్య ధర్మపత్ని క్రిశే తిరుపతమ్మ జ్ఞాపకార్ధం కుమారులు వెంకటేశ్వరప్రసాద్, ధర్మపత్ని లక్ష్మి, నిలకంటేశ్వరరావు వీరి ధర్మపత్ని హేమలత, సుధాకర్ ధర్మపత్ని పద్మావతి, మురళి వీరి ధర్మపత్ని అరుణ వారి చే స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చకులు కారంపూడి రమణాచార్యులు, ఆగమానాచార్యులు భార్గవాచార్యులు, కారంపూడి సాయి మోహన్ శాస్త్రోత్తముగా పూజ నిర్వహించారు. విశేషంగా స్వామి వారిని విష్ణుమూర్తి అవతారంలో అలంకరణను కూన పులి రమణయ్య శర్మ తీర్చిదిద్దారు. అనంతరం తర్లుపాడు గ్రామ విధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభయదాతలచే వారిచే పాటకచేరి వినోద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అన్ని వాహనాల ఉభయ దాతలు పాల్గొన్నారు.

# కనుల పండువగా స్వామివారి నగరోత్సవం







చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ సాక్షి రామలింగేశ్వర స్వామి 23వ నగరోత్సవం భక్తిశ్రద్ధలతో కనుల పండువగా జరిగింది. స్వామివార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేక వాహనంపై విద్యుత్ దీపాలంకరణ లతో ఏర్పాటు చేసిన వాహనంపై ఆశీస్సులను చేశారు. చిన్నారులు జ్యోతులు పట్టుకుని నగరోత్సవం శివాలయం వద్ద నుండి రచ్చ మిట్ట సెంటర్ మీదుగా శిద్దా బజార్ శివాలయం వరకు నగరోత్సవం కొనసాగింది. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృతి కార్యక్రమాలు దేవస్థాన అర్చకులు సోమరాజు పల్లి కోటేశ్వర శర్మ, రాఘవేంద్ర శర్మలు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరోత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదు ఇది కేవలం అపోహ

**పశు సంవర్ధక శాఖ అధికారిని బేబీ రాణి**



సంతనూతలపాడు మేజర్‌న్యూస్: జిల్లాలో నూరు శాతం బర్డ్ ఫ్లూ లేదని ఇది కేవలం అపోహని ప్రజలు దీనిని నమ్మవద్దని స్వేచ్ఛగా కోడి మాంసం, కోడిగుడ్డు తినవచ్చునని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి డాక్టర్ కే. బేబీ రాణి వెల్లడించారు. సంతనూతలపాడులోని పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల స్థాయి పశుసంవర్ధక శాఖ సిబ్బందితో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. సంతనూతలపాడు పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ బి.ప్రతాపరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇతర జిల్లాల నుంచి పశువుల దాణా,, కోడిగుడ్లు, కోళ్లను జిల్లాకు రాకుండా ఈ మేరకు చర్యలు తీసుకున్నట్టు జిల్లా అధికారిణి డాక్టర్ బేబీ రాణి పేర్కొన్నారు. కోడిగుడ్డు, కోడి మాంసం ఎడల అధిక పోషకాహారం కలదన్నారు. ప్రజలు ఈ అపోహలను విడనాడి స్వేచ్ఛగా కోడి మాంసం, కోడిగుడ్లు తినవచ్చునని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి డాక్టర్ బేబీ రాణి తెలిపారు. జిల్లాలో పశుగణన సర్వే దాదాపుగా పూర్తయినట్టు ఆమె పేర్కొన్నారు. ముందస్తుగా జిల్లాలో అన్ని కేంద్రాల్లో తమ వైద్యులు, సిబ్బంది, కోళ్ల ఫామ్ యజమానులకు దీనిపై అవగాహన కల్పించి కోళ్లకు వ్యాక్సిన్ కూడా వేశారన్నారు. వ్యర్థ పదార్థాలు తొలగింపుకు కూడా వారికి ప్రత్యేక సూచనలు ఇచ్చారన్నారు. ప్రకాశం జిల్లాలో 2, లక్షల 36 వేల 500 బాయిలర్ కోళ్లు కలవని, అదేవిధంగా రైతుల వద్ద 8 లక్షల 33 వేల 434 పెరటి కోళ్లు,1 లక్ష 64 వేల500 కోళ్లు గుడ్లు పెట్టేవి కలవని డాక్టర్ బేబీ రాణి తెలిపారు. వీటి ద్వారా జిల్లాలో సంవత్సరానికి 3 కోట్ల 20 లక్షల 77 వేల 800 కోడిగుడ్లు ఉత్పత్తి అవుతున్నట్టు ఆమె పేర్కొన్నారు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నుండి ప్రకాశం జిల్లాకు కోళ్లు, దాణా, కోడిగుడ్లు, రాకుండా రవాణా ను అరికట్టినట్టు జిల్లా అధికారిణి డాక్టర్ బేబీ రాణి వెల్లడించారు. ప్రజలు బర్డ్ ఫ్లూను నమ్మవద్దని, స్వేచ్ఛగా కోడి మాంసం, కోడిగుడ్లు, తినవచ్చునని డాక్టర్ బేబీ రాణి తెలిపారు. సంతనూతలపాడు, చీమకుర్తి మండల స్థాయి పశువైద్య సిబ్బందితో ఆయా శాఖల అభ్యున్నతపై జిల్లా అధికారిణి డాక్టర్ బేబీ రాణి సమీక్షించారు. ఈ సమావేశంలో చీమకుర్తి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కే. సుధీర్ బాబు, పల్లా మల్లి, నిప్పట్లపాడు, పెర్ణమిట్ట, సంతనూతలపాడు పశు వైద్యాధికారులు టి.మనురూప్, వై పేరయ్య, పి. చిరంజీవి, బి ప్రతాపరెడ్డి, వి ఎల్ వో కే.సుజాత, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఓ ప్రసన్న లక్ష్మి, సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల పశుసంవర్ధక శాఖ గ్రామ సహాయకులు పాల్గొన్నారు.



## రిమ్స్‌లో క్యాథ్‌ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎస్‌సిఎస్ కృష్ణబాబుకు బిల్లా వినతి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలలో గుండె సంబంధిత వ్యాధిగ్రస్తుల కోసం క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ టి. కృష్ణ బాబుని కోరారు. మంగళవారం ఆయాన కార్యాలయంలో మర్యాదపూర్వంకగా కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాకేంద్రమైన ఒంగోలు నగరంలోని జీజీహెచ్‌లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ప్రస్తుతం కాలంలో గుండెకు సంబంధించిన రోగాలతో ఎంతో మంది మృత్యవడికి చేరుతున్నారు. గుండెకు సంబంధించిన రోగాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. దీంతో స్పందించిన కృష్ణబాబు సంబంధించిన అధికారులతో మాట్లాడారు. క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించాలని సూచించినట్లు బిల్లా చెన్నయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నేతలు ఉన్నారు.

## గ్రామ సంఘాల యానిమేటర్‌తో సమీక్షా సమావేశం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల సమాఖ్య కార్యాలయం నందు మంగళవారం వివిధ గ్రామాల వివోఏలకు సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఏపీఎం కె.అంజిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల జరిగే మొబైల్ బుక్ కీపింగ్, ఎస్‌హెచ్‌జి గ్రౌండింగ్ గురించి, శ్రీనిధి రుణాల టార్గెట్ వాటి రికవరీ, సిఐఎఫ్ ప్రాజెక్ట్‌లోని అన్ని కాంపోనెంట్స్ గురించి రివ్యూ చేయడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని కిచెన్ గార్డెన్స్, కాంపౌండ్ పిట్స్‌పై సర్వే నిర్వహించి అడవులను గుర్తించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్‌ఆర్ ఎల్‌ఎం యాప్‌లో గ్రూపులకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని, నెలాఖరు లోపు కంప్లీట్ చేయాలని తెలియ జేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లోకోస్ టిఓటి శోభన్ బాబు, సీసీలు చిన్నారావు, విజయలక్ష్మి, అనురాధ, వివిధ గ్రామాల్లోని యానిమేటర్లు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలి: శెగ్గం

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో కొత్తగా ఎన్నిక కాబడిన మండల అధ్యక్షలతో పరిచయ కార్యక్రమం జరిగింది. రాష్ట్రకార్యవర్గసభ్యులు కళ్యాణ్‌చక్రవర్తి, జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు శ్రీరామ గిరి శ్రీధర్, బాలకోటయ్య, జరుగుమల్లి అధ్యక్షుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు. కార్యకర్తలుకు దిశా నిర్దేశం చేశారు.



## సమస్యల సత్వర పరిష్కారానికై 'విద్యుత్ అదాలత్'



అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్తు సమస్యల సత్వర పరిష్కారానికై విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు అద్దంకి విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు అన్నారు. అమేరకు బుధవారం విద్యుత్తు కార్యాలయం వద్ద నిర్వహించనున్న కార్యక్రమానికి చైర్పర్సన్ విక్టర్ ఇమ్మానియేలు హాజరు అవుతున్నట్లు తెలిపారు. గతంలో 2023 జూన్ 24వ తేదీన అద్దంకిలో జరిగిన విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో ఎదురైన 11 సమస్యల్ని అదే రోజు పరిష్కరించినట్లు చెప్పారు. అలాగే గతేడాది సెప్టెంబరు 24వ తేదీన సంతమాగులూరు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 22 అర్జీలు రాగా అక్కడికక్కడే 13 పరిష్కరించడం జరిగిందని మిగిలినవి ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపగా అందులో రెండు పరిష్కరించినట్లు ఈఈ చెప్పారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్తు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు బుధవారం డి ఈ కార్యాలయం వద్ద జరిగే విద్యుత్ అదాలత్ సరైన అవకాశంగా వినియోగదారులు భావించాలని సూచించారు.

## దాతల సహకారంతో గ్రంథాలయాలు అభివృద్ధి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని జరుగుమల్లి గ్రంథాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఉన్న గ్రంథాలయంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య 28 మంది విద్యార్థులకు గ్రంథాలయ శాశ్వత సభ్యత్వం ఇప్పించడం జరిగిందని గ్రంథాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. ఈయన గత పది రోజుల క్రితం 30 మంది విద్యార్థులకు సభ్యత్వం విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు 58 మంది విద్యార్థులకు సభ్యత్వం నమోదుకు విరాళం ఇవ్వడం జరిగిందని రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, సిఐ భీమా నాయక్, ఎస్సై కిషోర్, యారవ శ్రీనివాసులు, ఖాజా రంతుల్లా, అక్షర కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీలు వినియోగించుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పూర్వ ప్రాథమిక విద్య విషయాలపై జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు వినియోగించుకోవాలని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి ఆర్. శోభ చంద్ అన్నారు. మంగళవారం గోకర్ణ మఠం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో జరిగిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని కోర్స్ డైరెక్టర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యకర్తలకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ జరుగుతుం దని దీనిలో భాగంగా ఆరు రోజుల నృత్యంత్ర శిక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 శేష గోపాలం, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, పల్లపట్ల అంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ అనసూయ, డిఆర్పీలు సిహెచ్ గణేష్ రావు,తులసీదాస్, ప్రసూన, గౌరీ ,జ్యోతిలక్ష్మి ,పాల్గొన్నారు.

# సమగ్ర శిశు అభివృద్ధికి అంగన్వాడీలు కృషి చేయాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్ర కోట ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ ఎస్.పాఠశాలలో అంగన్వాడి ఉపాధ్యాయులకు జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులు నిర్వహించటమైనది. సమగ్ర శిశు అభివృద్ధికి అంగన్వాడీ ఉపాధ్యాయులు సమర్థవంతంగా కృషి చేయాలనీ విద్యా శాఖాధికారి బి.మస్తా నాయక్. ఎంఈఓ 2 కొండల రావు, ఐసీడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీల్లో ఆటల ఆధారిత అభ్యాసన మాడ్యూల్స్‌లోని ఈసీసీఈ, జాతీయ విద్యా విధానాలు గురించి వివరిస్తూ పిల్లల్లో ప్రారంభ సంవత్సరాల్లో మెదడు అభివృద్ధి, అభ్యాసన, సమగ్ర అభివృద్ధి,



పిల్లలకు అనుకూలమైన ఆసక్తిని కలిగించే అభ్యాసన సామాగ్రి రూపాకల్పన, పాఠశాల సంసిద్ధతలను గురించి వివరించారు. విద్యార్థుల ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా పి. మోహంత్ నాయక్, ఎస్.వి.నారాయణరెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వీఆర్పీలు. అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ, అలాగే మం డలంలోని ప్రాథమిక పాఠశాల టీచర్లు కోటపాటి శ్రీనివా సులు, ఇమ్మడి శ్రీనివాసులు, ఏడుకొండలు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ పది విద్యార్థులకు అట్టలు పంపిణీ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సహాయం అందించాలన్న సహ ఉద్దేశంతో వారికి పరీక్ష సమయంలో ఎంతగానో ఉపయోగపడే పరీక్ష అట్టలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల రెండవ విద్యాధికారి అచ్యుత సుబ్బారావు చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు అట్టలను అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, లైన్స్ క్లబ్ మార్కాపురం డైరెక్టర్ కె.వి.జగన్ బాబు మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు తమ శక్తి వంచనకు మించి సాధన చేసి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు




సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరుమళ్ళ బాలమోహన్రావు, ఆరికట్ల వెంకటనారాయణ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ మార్కాపురం ప్రెసిడెంట్ టి.రామకృష్ణారావు, ట్రెజరీ బి.వి. రంగయ్య, ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సత్యనారాయణ, ఎం.సుధాకర్‌తో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి హైస్కూల్లో భాషా దినోత్సవ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర 'సమగ్ర శిక్ష' కార్యాలయం వారు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 18 నుండి 21వ తారీఖు వరకు, నాలుగు రోజులపాటు 'భాషా దినోత్సవ ఉత్సవాలు' జరుప వలసిందిగా ఆదేశించడం జరిగింది. ఒక్కొక్క రోజున వరుసగా ఇంగ్లీష్, హిందీ, ట్రైబల్ లాంగ్వేజ్, తెలుగు భాషా దినోత్సవాలు జరుపవలసిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాన ఉద్దేశం పిల్లలలో చదవడం, వ్రాయడం అనే సామర్థ్యాలను పెంపొందించడం, జిల్లా పరిషత్ హై స్కూలు, పందిళ్ళపల్లిలో ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖర రావు అధ్యక్షతన, ఆంగ్ల ఉపాధ్యాయులు వి.ఎల్.ఎన్.నరసింహారావు ఈ కార్యక్రమాన్ని ఆరు నుండి తొమ్మిదవ తరగతి స్టూడెంట్స్‌కు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులచే చిన్న చిన్న కథలు



చదవడం, రాయడం, ఆంగ్ల భాష ప్రాధాన్యత గురించి మాట్లాడించడం, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేయించడం, రైమ్స్, ఆంగ్ల పదాలకి స్పెల్లింగ్స్ చెప్పించడం మొదలైన ప్రక్రియలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, మనోవికాసం నిర్వాహకులు ప్రతాప్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాత పరీక్ష పూర్తి చేసుకున్న ఎన్‌సిసి-సి సర్టిఫికేట్ విద్యార్థులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే అతి పెద్ద యూనిఫాండ్ సంస్థ ఎన్.సీ.సీ తమ 2024-25 ట్రెయినింగ్‌ను పూర్తిచేసుకొని విద్యార్థులందరూ పరీక్షకి హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 15వ తేదీన ప్రాక్టికల్స్, 16వ తేదీన వ్రాత పరీక్షను నిర్వహించారు. ఇందులో ఒంగోలుకి చెందిన 34(ఆంధ్ర) ఎన్.సీ.సీ బెటాలియన్, చీరాల, నరసరావుపేటకి చెందిన 23(ఆంధ్ర) ఎన్.సీ.సీ బెటాలియన్‌లకి స్థానిక పేస్ కళాశాల పరీక్ష కేంద్రంగా వుంది. పరీక్షకి సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షను 34(ఆంధ్ర) ఎన్.సీ.సీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ మోహన్.వి అతని బృందం పరీక్ష కేంద్రాన్ని సిద్ధం చేశారు. ఆ బెటాలియన్‌లకి చెందిన ఆర్మీ బృందాలు కళాశాల ఏ.యన్.ఓలు కూడా నిర్వహణలో పాల్గొన్నారు.



దీనికి ప్రొసీడింగ్ ఆఫీసర్‌గా 25(ఆంధ్ర) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సి.యస్.సిద్ధు అతని బృందం వ్యవహరించారు. గుంటూరు గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యస్.యం.చంద్ర శేఖర్ పరీక్ష కేంద్రాన్ని వీక్షించారు. అలాగే కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ డా.ఎం.శ్రీధర్ ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థులలో పోటీతత్వం, పట్టుదల పెరుగుతాయని కొనియాడారు.

# కన్యాకుమారికి సన్మానం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేయుచున్న ఆరోగ్య పర్యవేక్షకురాలు కన్యకుమారి పబ్లిక్ హెల్త్ నర్స్‌గా పదోన్నతి పొంది, బాపట్ల జిల్లా అద్దంకి మండలం, మోడేపల్లికు బదిలీ అయ్యింది. ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభనకు ముండ్లమూరు ఆరోగ్య కేంద్రం అధికారిణి, డాక్టర్ యమ్.జాస్మిన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆమె అందించిన సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో డాక్టర్ జె.వెంకటేశ్వర రావు,



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణ రావు, డి.పి.ఎం.ఓ. సుబ్బారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్, శారద, సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాస్, ఫార్మసీ ఆఫీసర్, యుగంధర్, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర, కమ్యూనిటీ ఆఫీసర్లు ఈ సమావేశంలో ఆమె చేసిన సేవలను కొనియాడినారు.

# నవ వధువు ఆత్మహత్య

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని దేవనగరం గ్రామానికి చెందిన బిల్లా సుస్మిత(20) సంవత్సరాలు రుద్రపాటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తితో పెద్దారవీడు మండలం సిద్ధి నాయుడు పల్లి గ్రామంలో ఈ నెల 16వ తేదీన



వివాహం జరిగింది. ఈ నెల సోమవారం 17వ తేదీన దేవనగరం గ్రామానికి వచ్చారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో దేవనగరం గ్రామంలోని వాళ్ల బాబాయి ఇంట్లో నిద్రించడానికి వెళ్లిన బిల్లా సుస్మిత మధ్యాహ్నం భోజనానికి పిలవడానికి వెళ్లిన అన్న మహేష్ రూములో ఉరి వేసుకుని కనిపించిన చెల్లెల్ని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి హుటా హుటిన కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని కంభం పోలీసులు జరిగిన ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## శుభకార్యాల్లో ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గం నందు పలు కార్యక్రమాలకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ ఐ.శైలజ, బెల్లంకొండ గోపి, పిచ్చయ్య, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణ దరఖాస్తులు పరిశీలన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బిసి, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల సబ్సిడీ పథకాల ఋణాల దరఖాస్తులను సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు, బ్యాంకర్లు, సచివాలయ సిబ్బంది పరిశీలించారు. మండలంలో ఈ పథకాలకు సంబంధించి 404 దరఖాస్తులు లభించాయి. మొదటి రోజున 200 దరఖాస్తును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు కెనరా బ్యాంక్ మేనేజర్ జే.ఆనంద్ కుమార్, స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి



కొండేపి, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ సూచించారు. కొండేపి మండల పరిధిలో కొండేపి కట్టవారిపాలెం రోడ్డు నందు సిఐ జి.సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్ సిబ్బందితో కలిసి మంగళవారం హెల్మెట్ ధరించిన వారికి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేయటం జరిగింది. తప్పకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారు వారితోపాటు వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా టు వీలర్ మీద హెల్మెట్ లేనటువంటి వారిని కొండేపి మండలంలోకి అనుమతిం చకుండా తిప్పి పంపడం జరిగింది. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని ట్రాక్టర్లు డోర్లు ఓపెన్ చేసి ప్రయాణం చేయరాదని కూలీలను ట్రాక్టర్లను ఆటోలోనూ ఎక్కించుకొని ప్రయాణం చేయరాదని తెలపడం జరిగింది. ఈ విధమైన కార్యక్రమం రోజు జరుగుతుందని తెలిపారు. కచ్చితంగా హెల్మెట్ లేని వారి ని కొండేపి సర్కిల్ పరిధిలోని కొండేపి పొన్నలూరు మర్రిపూడి మండ లాల్లోకి అనుమతించమన సీఐ సోమ శేఖర్‌తో పాటు ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలియజేశారు.

## టిడిపికి తారకరత్న లేనిలోటు తీరనిది: గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్‌న్యూస్: సినీ హీరో, టిడిపి నాయకులు నందమూరి తారక రత్నలేని లోటు టిడిపి కి తీరనిది అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తారక రత్నమన నుంచి దూరం అయినా ఆయన జ్ఞాపకాలుప్రజలు మనసుల్లో పదిలంగానే ఉన్నాయని, ప్రజలు మీద చూపించిన ప్రేమ, అనురాగాలు శాశ్వతంగా నిలిచి ఉంటాయని డాక్టర్ లక్ష్మి అన్నారు. భౌతికంగా మన మధ్య లేకపోయినా మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మా బావ నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా

### అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తున్న ఎస్సై



పొదిలి, మేజర్‌న్యూస్: నేర, ప్రమాదాల నియంత్రణకు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని ఎస్ఐ వివేమన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలను కట్టడి చేయాలనే ఉద్దేశంతో పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేర నియంత్రణ కోసం చేసే ప్రయత్నంలో ఇప్పటికే పలువురు దాతలు సీసీ కెమెరాలు అందించారని చెప్పారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు అందించి తమ దాతృత్వం చాటుకోవడంతోపాటు, పట్టణంలో నేర నియంత్రణలో భాగస్వాములు కావాలని ఎస్సై వి.వేమన కోరారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు సువర్ణ అవకాశం

### ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రసూల్ మహమ్మద్

పొదిలి,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారని, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎం డి ఫారుక్ విశేష కృషితో ఇమామ్, మౌజ్జిన్‌లకు గౌరవ వేతనం విడుదల అయ్యేలా చొరవ చూపారని ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రసూల్ మహమ్మద్ హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం రూ. 45 కోట్లు మంజూరు చేసారు.గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు రూ.15,000 గౌరవ వేతనం ప్రతి మస్జిద్‌కు అందజేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ద్వారా నిధుల పంపిణీకి జీవో జారిచేశారని ముస్లిం మత గురువులకు గౌరవ వేతనం మంజూరు చేసి, చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారనే విషయం మరోసారి నిరూపించారన్నారు. ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న సీఎం నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మైనారిటీ మంత్రివర్యులు ఎం ఎం డి ఫరుక్ ,ప్రభుత్వ సలహాదారులు షరీఫ్ వాక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌కి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్‌లకు మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్ అహ్మద్ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

# శివరాత్రి సందర్భంగా ఏలూరి లక్ష్మీదేవి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ

### ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏలూరి వెల్లడి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం కాలినడకన వెళ్లే శివ భక్తులకు ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆసరాగా నిలబడనుందని ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో లీఫార్మా లిమిటెడ్, ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో.. జ్వరం, కాళ్లనొప్పులు తగ్గడానికి ట్యాబ్లెట్స్, తొడల రాపిడి పౌడర్, అలర్జీకి మందుల తోపాటు ఆయింట్మెంట్, వాంతులు, గుండెనొప్పి మందులు, నీరసం తగ్గడానికి సెలైన్, గ్యాస్ట్రిక్ సంబంధిత యాంటాసిడ్స్, అలాగే గాయాలు మానడానికి ఆయింట్మెంట్ , యాంటిబయోటిక్ , దగ్గు, జలుబు, ఆస్మా మరియు ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉచితంగా మందులను అందించనుంది. ఈ మందులను ఇస్కాన్ సంస్థ ద్వారా భక్తుల అంతేగా కుండా వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని దారి పొడవునా భక్తులకు నీళ్లు, మజ్జిగ కూడా అందించ నున్నట్లు డాక్టర్ ఏలూరి తెలి పారు. నల్లమల అటవీ ప్రాంతం లో ఎంపిక చేసిన ప్రదేశాలలో భక్తుల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. స్వచ్ఛందంగా వాలంటీర్లు కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాగా ఉచితమందుల పంపిణి సేవలో పాల్గొనే వారు తమ వివరాలు పెద్ద దోర్నాలలోని ఇస్కాన్ సంస్థ వద్ద నమోదు చేయించుకో వాలని అన్నారు.

## ఘనంగా కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



దర్శి మేజర్ న్యూస్.కడియాల హాస్పిటల్స్ అధినేత, ప్రజా వైద్యుడు, రాష్ట్ర టీడీపీ డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు, మా మార్గదర్శి కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను దర్శి నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా దర్శి కురిచేడు రోడ్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం, కేక్ కటింగ్, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సీనియర్ టిడిపి నాయకులు, నీటి సంఘం డీసీ అధ్యక్షులు కామిరెడ్డి వెలుగొండరెడ్డి, గొర్రె సుబ్బారెడ్డి, టిడిపి యువనాయకులు దారం సుబ్బారావు, దర్శి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, నియోజక వర్గ ఐ.టిడిపి అధ్యక్షులు యస్.వి.రామయ్య, క్లస్టర్ నారపుశెట్టి మధు, కౌన్సిలర్ లు, మండల టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, టౌన్ టిడిపి అధ్యక్షులు వాసు, టిడిపి యువనాయకులు కర్నా శ్రీను, తెలుగు యువత కల్లూరి సుబ్బు, నీటి సంఘం అధ్యక్షులు మల్లి, మారం శ్రీనివాసరెడ్డి, బత్తుల శ్రీనాద్, సతీష్, సుబ్బారెడ్డి, యాదల గురునాధం, నాగూర్, అంజయ్య, యాదల వెంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి




దర్శి మేజర్‌న్యూస్: మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు గత ప్రభుత్వము వేతనాలను పెంచిందని, అవి ఇంతవరకు విడుదల కాలేదని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రకాశం జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు కోరారు . మున్సిపల్ కార్మికుల పెండింగు వేతనాలు అమలు చేయాలని కోరుతూ దర్శి నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ వై మహేశ్వరావుకు ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రము ను అందించారు.ఈ సందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అప్కాష్ రద్దు పరుస్తూ బడా కంపెనీలకు వారి ఏజెన్సీలకు అప్ప చెబుతామని మంత్రివర్గ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు. గత సమ్మె కాలంలో ఔట్సోర్సింగ్ కార్మికుల పెండింగ్ వేతనాలు, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని కమిటీ వేశారని, ఆ కమిటీ ఆధారంగా జీతాలు చెల్లించాలని కనీసం వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కోటేశ్వరావు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సర్వీస్ క్రమబద్ధం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల నాయకులు ఇత్తడి ఇర్మియ, ఇత్తడి ఇస్సాకు గర్నెపూడి దావీద్,చాట్ల బాబురావు ఇత్తడి ఏసోబ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటనారాయణ సేవలు మరువలేనివి: ఎరిక్షన్‌బాబు





యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కీ''శే'' ఊట్ల వెంకట నారాయణ సంతాప సభ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు గారు మాట్లాడుతూ.. వెంకట నారాయణ గారి మృతి తీరనిలోటని, వారి సేవలు ప్రభుత్వానికి, ప్రజలకు ఏంతో ఉపయోగకరమైనవని అయన తెలిపారు. వెంకట నారాయణ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు వెంకట నారాయణ సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, డాక్టర్ వెంకటేశ్వరరావుకు సన్మానం

దర్శి మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ యువ నాయుకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావును దర్శి నియోజకవర్గం టిడిపి నాయకులు మంగళవారం సన్మానించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే యూరాలజీ వైద్యవిభాగ సేవలందించడంలో టాప్ 5 కిడ్నీ సర్జన్‌గా నిలిచినందుకు గాను టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్' అవార్డును పొందిన యువనాయకులు డా కడియాల లలిత్ సాగర్ ని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఆయన ని కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు చిన్నపురెడ్డి వీరానాగిరెడ్డి.మండల తెలుగు యువత నాయుకులు బాశం పిచ్చయ్య, రేగుల క్రిష్టయ్య తదితరులుపాల్గొన్నారు.

## మహాశివరాత్రికి పటిష్ట ఏర్పాట్లు

### భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు: ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ బాల త్రిపురసుందరి దేవి అమ్మవారి సన్నిధిలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లపై నిర్వహించిన 2వ సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి ఉత్సవ గోడ పత్రికను ఎరిక్షన్ బాబు గారు ఆవిష్కరించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో మహా శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. శివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని కోరారు... అనంతరం స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, దేవాలయ కమిటీ పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు

### రూ.40,500 స్వాధీనం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని మంచికలపాడు గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్న స్థావరాలపై చీమకుర్తి సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో దాడి చేసి 6 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 40 వేల ఐదు వందల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మంగళవారం జూదరులను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సబ్సిడీ లోన్స్ కోసం దరఖాస్తు చేసుకోండి

చీమకుర్తి,మేజర్‌న్యూస్: చీమకుర్తి పురపాలక సంఘము పరిదిలో బి.సి, ఓసి, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ కొరకు ఆన్లైన్ నందు నమోదు చేసుకున్న లబ్దిదారులు అందరూ తేది 19వ తేది బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా మీ ఆధార్, రేషన్ కార్డ్, క్యాస్ట్, బ్యాంక్ పాస్ బుక్ ఒరిజినల్ మరియు 2 సెట్ల జిరాక్సులు తీసుకుని చీమకుర్తి మునిసిపల్ ఆఫీస్ లోని కౌన్సిల్ హాల్ నందు జరుగు అప్లికేషను వెరిఫికేషన్ కార్యక్రమమునకు హాజరు కావలసిందిగా మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య కోరారు.





## ప్రజల వద్దకే పాలన: ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజల వద్దకే పాలన ద్వారా ప్రజా సమస్యలను పరిష్కారం చేయటమే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం అర్ధవీడు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' లో ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ, విద్యుత్, తాగునీరు, పారిశుధ్య సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ గ్రామాల్లోని సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ నరసయ్య, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మండల అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పిఎంఈజిపి రుణాలు విస్తృతంగా మంజూరు చేయాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: నిరుపేదల జీవనోపాధి కోసం పీఎంఈజిపి రుణాలు విస్తృతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పిఎంఈజిపి, పాడి గేదెలు, జీవనోపాధి రుణాల మంజూరుపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి, జీవనోపాధులు పెరుగుతాయన్నారు. ఇందుకోసం పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే రాయితీ నగదు లబ్ధిదారులకు చేరేలా చూడాలన్నారు. పాడి గేదెల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాల ఉత్పత్తి, పశు సంపద వృద్ధికి మీ తోడ్పాటు నందించాలన్నారు. గతేడాది రుణ లక్ష్యాలను చేరుకోలేకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు ఉల్లంఘించరాదని ఆదేశించారు. రుణ సదుపాయం కల్పించడంలో బ్యాంకర్లు సహకరించాలన్నారు. పీఎంఈజిపి కింద ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ కింద 36 యూనిట్ల స్థాపించాలని లక్ష్యం



కాగా, కేవలం 16 మాత్రమే మంజూరు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డ్ కింద 199 యూనిట్లు స్థాపించాల్సి ఉండగా, కేవలం 72 యూనిట్లు మంజూరుపై ఆరా తీశారు. పురోగతి తక్కువగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ ద్వారా రూ.6.64 కోట్ల నిధులతో 207 యూనిట్లు స్థాపించాలని లక్ష్యం కాగా, కేవలం 91 యూనిట్లు మంజూరు చేయడం ఏమిటన్నారు. లక్ష్యాలను చేరుకోలేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. 442 యూనిట్లు రూ.14.97 కోట్లతో ఏర్పాటు చేయాలని లక్ష్యాలలో కనీసం 50% పురోగతి సాధించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.6.31 కోట్లతో 179 యూనిట్లను స్థాపించడం ఏమిటని ప్రశ్నించారు. వెలుగు సిబ్బంది సక్రమంగా పనిచేయకపో వడంతోనే లక్ష్యాలు చేరు కోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎంపిక ప్రక్రి య, యూనిట్ల స్థాపనలో సిబ్బంది ప్రోత్సాహకం లేకపోవడంతోనే ఔత్సాహికులు ముందుకు రావడం లేదన్నారు. పొదుపు మహిళలకు సాధారణంగా పంపిణీ చేసే బ్యాంకు రుణాల సైతం లక్ష్యాలు చేరుకోవడం లేదన్నారు. బ్యాంకులపై సాకులు చెప్పి పనిచేయడం లేదా అంటూ మండిపడ్డారు. పాల ఉత్పత్తి, పశు సంపద వృద్ధికి పాడి గేదెలు రుణాల మంజూరులో జాప్యం జరగడానికి వీలులేదన్నారు. 23 వేల సంఘాలకు రూ.152 కోట్ల స్త్రీనిధి రుణాలను మంజూరు చేయాలని లక్ష్యం పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 19,649 సంఘాలకు రూ.136 కోట్లు మాత్రమే రుణంగా ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పర్యవేక్షణ కొరవడంతోనే బాపట్ల జిల్లాలో మొండి బకాయిలు రూ.4.21 కోట్లు నిలిచాయన్నారు. ఒక వెయ్యి యూనిట్ల పాడి గేదెలు పంపిణీ చేయాలని లక్ష్యం కాగా, కేవలం 252 యూనిట్లు మాత్రమే మంజూరుపై అసహనం వ్యక్తం చేశారు. పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పిడి పద్మ, చేనేత జౌళి శాఖ ఏడి నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



## రెవెన్యూ అర్జీలపై నిర్లక్ష్యం వీడాలి

### తహసీల్దార్లకు జెసి గోపాలకృష్ణ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం ఒంగోలు ఆర్డిఓ కార్యాలయంలో ఆయన ఒంగోలు, కొత్తపట్నం, చీమకుర్తి, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు మండలాల తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలు, వాటి కేటగిరీలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, పురోగతిపై సమీక్షించారు. రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించినందున ఆ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా సహేతుక పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.











## మనోధైర్యంతో క్యాన్సర్‌ను జయిద్దాం

**మొదటి పేజీ తరువాయి** ఇప్పటివరకు కేవలం 95 లక్షల మంది మాత్రమే ఈ పరీక్షలు చేయించుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజల్లో అవగాహన లేకపోవడమే దీనికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు. క్యాన్సర్లలో 63 శాతం నివారించుకోవచ్చు అని, మిగతా 37 శాతం జన్యుపరమైన కారణాల వలన నివారణ కష్టం అన్నారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 37 వేల మందికి నోటి, 26 వేల మందికిపైగా గర్భాశయ ముఖద్వారం, 25 వేల మంది రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి అన్నారు. ప్రారంభ దశలో గుర్తించగలిగితే క్యాన్సర్‌ను జయించవచ్చని మంత్రి చెప్పారు. ఏడుగుండ్లపాడు గ్రామంలో 329 మందికి స్క్రీనింగ్ చేయగా 11 క్యాన్సర్ అనుమానత కేసులను గుర్తించామని, వీటిలో పది నోటికి సంబంధించినవి కాగా, ఒకటి రొమ్ముకు సంబంధించిన కేసు అని ఆయన తెలిపారు. అందుకే క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించాలనే విషయంపై ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.







### నాదీ క్యాన్సర్ బాధిత కుటుంబమే

చివరి దశలో క్యాన్సర్ ఉందని తెలిశాక ఎంత డబ్బు ఖర్చుపెట్టినా ప్రయోజనం ఉండదని, అందుకే ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సత్యకుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు. నా తల్లీ, అక్కా క్యాన్సర్ కారణంగా మరణించినందునే రాష్ట్రంలో ఏ ఒక్క మహిళా క్యాన్సర్‌తో మరణించకూడదన్న లక్ష్యంతో దీనిపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకే మంత్రిగా మీ ముందుకు వచ్చానని ప్రకటించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకునేందుకు మహిళలు మొహమాటం పడుతున్నారని అన్నారు. క్యాన్సర్‌ను జయించి ఈ వ్యాధిపై ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పిస్తున్న సినీనటి గౌతమిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. క్యాన్సర్‌పై అవగాహన, నివారణ కార్యక్రమాలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గుండెపోటు వస్తే వారి ప్రాణాలు నిలిపేలా గంటలోపే వేసేలా రూ.45 వేల విలువైన ఇంజక్షన్లను కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందుబాటులో ఉంచినట్లు మంత్రి చెప్పారు. దీనికి సంబంధించిన స్టెమీ కార్యక్రమంలో భాగంగా 1968 మంది ప్రాణాలను కాపాడగలిగామన్నారు.

### ధైర్యంగా ముందుకు సాగాలి

క్యాన్సర్ అని తెలియగానే నిరాశ, నిస్పృహలోకి జారిపోవడం సరికాదని, ధైర్యంగా ముందుకు సాగాలని సినీనటి గౌతమి పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురవుతున్న ఎన్నో పోరాటాలలో విజయం సాధిస్తున్న మీకు క్యాన్సర్‌పైన విజయం సాధించడం పెద్ద కష్టమేమి కాదని ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. 25 ఏళ్ల క్రితం తన తల్లి చనిపోయారని, ఆ బాధలో ఉన్న తనకు మరో నాలుగేళ్లకే రొమ్ము క్యాన్సర్ వచ్చిందని గౌతమి చెప్పారు. అప్పటికి తన కుమార్తె వయసు ఐదేళ్ల లోపేనని అన్నారు. తల్లిని కోల్పోయిన తాను ఆ బాధ తన బిడ్డకు రాకూడదని ధైర్యంతో క్యాన్సర్‌కు వైద్యం చేయించుకున్నానని తెలిపారు. శరీరంలో ఏమాత్రం మార్పు కనిపించినా నిర్లక్ష్యం చేయొద్దని, పరీక్షలు చేయించుకోవడంలో సిగ్గు పడరాదని ఆమె అన్నారు. సకాలంలో పరీక్షలు, సత్వర వైద్యం, మనో ధైర్యంతో క్యాన్సర్‌పై తాను విజయం సాధించాలని తెలిపారు. ఈ దిశగా వైద్య సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పరీక్షలు చేసేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం ఉన్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అదృష్టవంతులని ఆమె వ్యాఖ్యానించారు.

### విస్తృత అవగాహనకు చర్యలు: కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 4,07,85,186 మంది 18 ఏళ్లు నిండిన ప్రజలు ఉన్నారని, వీరిలో 94,99,268 మందికి ఇప్పటివరకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వీరిలో 37 వేలకు పైగా నోటి, 24 వేలకు పైగా రొమ్ము, 26 వేలకు పైగా గర్భాశయ ముఖ ద్వార అనుమానిత కేసులను గుర్తించామన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకునే విషయంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

### ప్రజారోగ్యానికి పెద్దపీట: ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలు కూడా సహకరించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు సహకరించాలని కోరారు.

### స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి: ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవనశైలి మార్చుకుని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకుని, చికిత్స పొందటం ద్వారా క్యాన్సర్‌ను అధిగమించవచ్చని చెప్పారు. ఈ దిశగా అవగాహన కల్పించేందుకు తమ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సత్య కుమార్, సినీనటి గౌతమి, జిల్లా యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ నివారణకు అవసరమైన స్క్రీనింగ్ చేయించుకుంటామని స్థానికులతో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ దిశగా ఏర్పాటు చేసిన పాయింట్ వద్ద అతిథులు సెల్ఫీ దిగారు. గ్రామంలో స్క్రీనింగ్ నిర్వహణ శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ కె.శ్యామల, మాజీ శాసనసభ్యులు దారా సాంబయ్య, జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, డి.ఎం.హెచ్.వో టి.వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్. సూరిబాబు, ఆర్.బీ.ఎస్.కె.డి.పి.ఎం డాక్టర్ భగీరధి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్థానిక సర్పంచ్ శిల్ప సౌందర్య, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కటాకనిపల్లి, రామచేంద్రకోట గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కటాకని పల్లి, రామచేంద్రకోట గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులకు రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్య పత్రి రైతు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సంఖ్య నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పీఎంకిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల భీమా పథకం, ఇన్పుట్ సబ్సిడీ, సూక్ష్మ పోషకాలు, యంత్ర పరికరాలు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, విహెచ్ఎ శ్వేత, రైతులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతిపై ఆరు రోజులు శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో మండలంలోని 52 అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతిపై ఆరు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్ర పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు ఎంపీడీవో ఎంవి రమణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ మండలంలో జరుగుమల్లి కామేపల్లి సెక్టార్ పరిధిలో 52 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని సెక్టార్‌కి మూడు రోజులు చొప్పున అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతిపై ఇక్కడ శిక్షణ నిర్వహిస్తారని ఎంపీడీవో తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు జరుగుమల్లి సెక్టార్‌కు ఈనెల 18, 19 ఈ శిక్షణ ఇక్కడ పూర్తి చేస్తారని దీనికి రిసోర్స్ పర్సన్‌గా శిక్షణ తీసుకున్నటువంటి ఎం.నాగేశ్వరావు, పి.వెంకటేశ్వర్లు, వి.బ్రహ్మయ్య, ఎల్.విజయ శిక్షణకు హాజరైన అంగన్వాడీ కార్యకర్తలకు వివరిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతిపై శిక్షణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పూర్వప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు సమగ్రశిక్ష, ఐసిడిఎస్ సంయుక్తంగా అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి అన్నారు. మంగళవారం సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరురోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జ్ఞానజ్యోతి శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ఆటపాటల ద్వారా పిల్లలకు అభ్యసన చేయించవచ్చని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ వల్ల లబ్దిచేకూరుతుందని అన్నారు. శిక్షణా కార్యక్రమాలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు, ఐసిడిఎస్ సూపరవైజర్ కృపావరం, ట్రైనర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20న విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర ప్రథమ మహాసభలు జయప్రదం చేయండి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విజయవాడలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మీటర్ రీడర్స్‌కు విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి కనీస వేతనం అమలు చేయాలి ఉద్యోగ భద్రత కలిగించాలి వాల్పోస్టర్లు ఆవిష్కరించారు. షేక్ ఖాసిం ఏఐటీయూసీ దుప్పట్ల కాశయ్య, సిపిఐ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొప్పరాజు నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సతీష్ కుమార్, డి.సుబ్రహ్మణ్యం, సుబ్బు, ఎస్.కె.ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వే ఆకస్మిక తనిఖీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తెల్లపాడు రెవిన్యూ ఇలాఖలో గల రీ సర్వే జరిగే ప్రదేశాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ ఆకస్మికంగా సందర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశ్యం ప్రకారం భవిష్యత్‌లో భూమి సమస్యలు రాకుండా ఉండాలనేది ప్రధానమైన ధ్యేయం. చాలా చోట్ల భూములకు రకరకాల పేర్లు ఉన్నాయి. బ్రిటీష్ వాళ్లు కేవలం పన్ను వసూలు చేసుకునేందుకు అప్పట్లో భారతీయులకు కాగితాలపై రాసి ఇచ్చారు. ఆ ప్రకారం తమకు రాసి ఇచ్చిన భూమిలో రైతులు సాగు చేసుకుని పన్ను కట్టే వారు. జనాభా తక్కువ, భూమి ఎక్కువగా ఆ రోజుల్లో ఉన్నందున సాగు చేసుకునే వారికి కేటాయించిన భూములు పట్టా భూములు గాను, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూముల్లో కొన్నింటిని బంజరు భూములని, గ్రామాలు నిర్మించుకున్న చోట గ్రామ కంఠం భూములని, వాగుల వద్ద వాగు పోరంబోకు భూములు, చెరువు తొట్టు ప్రాంతాల్లోని భూములను చెరువు పోరంబోకు భూములు, దేవాలయాలకు కేటాయించిన భూములు దేవదాయ భూములుగా రికార్డుల్లో రాసుకున్నారు. కొన్ని చోట పశువుల బీళ్ల కింద రాశారు. వారు సర్వే చేసే సమయంలో భూములపై రైతులు లేకుంటే ఆ భూముల సర్వే నెంబర్ల వద్ద పెన్నుతో చుక్కలు పెట్టి వదిలేశారు. వాటిని చుక్కల భూములుగా పిలిచారు. కొన్ని వివాదాల్లో ఉన్న భూములను 22ఎ భూములుగా విడగొట్టారు. ఇలా ఒక్కో రకానికి ఒక్కో విధంగా పేర్లు ఉండటం, ఈ తేనె తుట్టెను కదిపితే ఎవరిని కుడుతుందోననే భయంలో ఇప్పటి వరకు పాలకులు ఆ వ్యవహారాల జోలికి పోలేదు. అయితే భూ సమస్యలు లేకుండా రీ సర్వే చేయాలనీ ప్రజలకు భూ సమస్యలు లేకుండా చేయాలనీ ఉద్దేశంతో సర్వే మొదలెట్టారని అందులో భాగంగా తర్లుపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఓ, విఎస్‌లకు సబ్ కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించి రీ సర్వే దిశా నిర్దేశాలు గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యు.విజయ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి, విఆర్‌ఓలు, విఎస్‌లు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని అయిన ముక్కల, చెంచు కాలనీ, డోర్ టు డోర్ లీగల్ అవేర్న టస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు మార్కాపురం మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం లీగల్ అవేర్నెస్ క్యాంప్ డోర్ టు డోర్ చేయడం జరిగింది, కార్యక్రమంలో టీం లీడర్‌గా టి వెలుగొండయ్య ప్రముఖ న్యాయవాది, యూసఫ్ ఆలీ ప్రముఖ న్యాయవాది మరియు .పూర్ణ కంటి తిరుమలయ్య, ఏఎన్ఎం కే నాగలక్ష్మి, అంగన్వాడి ఆయా రేష్మ, ఆశా వర్కర్ బాలనాగమ్మ, సచివాలయం సిబ్బంది ఆర్డిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టము న్యాయం గురించి తెలుసుకోవాలని, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమంలో ఎవరు పాల్గొన రాదని, నేడు ప్రభుత్వాలు ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. న్యాయవాది యూసుఫ్ అలీ మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాలి భాగస్తులు కావాలని మత్తుకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ఎవరైనా బీదలై ఉండి కోర్టు సమస్యలు ఉన్నట్లయితే మీకు ఉచిత న్యాయ సాయం అందిస్తామని ఆయన అన్నారు. ఏఎన్ఎం నాగలక్ష్మి, పూర్ణ కంటి తిరుమలయ్య మాట్లాడుతూ బడి ఈడు గల బాలబాలికలందరూ బడిలో ఉండాలని, పనిలో కాదని, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.వెలుగొండయ్య, యూసుఫ్ ఆలీ, ఏఎన్ఎం.నాగలక్ష్మి, అంగన్వాడి వర్కర్లు రేష్మ, ఆశా వర్కర్ బాలనాగమ్మ, సచివాలయ సిబ్బంది కే.నాయక్, రాజేష్ కుమార్, గోపి, ఆర్డిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృషితోనే అత్యున్నత విజయాలు



పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని పట్టుదలతో కృషి చేస్తే కచ్చితంగా అత్యున్నత స్థానాలను చేరుకుంటారని ఆంధ్ర కేసరి వైస్ ఛాన్సలర్ డివిఆర్.మూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో అక్షర విద్యాసంస్థల 15 వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డివిఆర్ మూర్తి మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన యువత కోసం ప్రపంచం ఎదురు చూస్తుందన్నారు. విద్యార్థి జీవితంలోకి ప్రతి అంశం లోతైన విప్లవానికి లోనవుతుందన్నారు. విద్యాలయ స్థాయిలో నేర్చుకున్న విద్యను సమాజాభివృద్ధికి వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తున్న అక్షర కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు విజయాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్టర్ బి. హరిబాబు, శ్రీ వెంకటేశ్వర విద్యాలయం సునీల్, కదిరి సత్యపసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డిఎంహెచ్ఓ ఎస్.విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: జి బి ఎస్ వ్యాధి ప్రాణాంతకరమైన వ్యాధి దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆమె ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధి లక్షణాలను తెలిపారు.గులియన్ బారి సింద్రోం ఒక అరుదైన తీవ్రమైన నాడి సంబంధిత వ్యాధి మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ నరాల ను దాడి చేయ డం వల్ల సంభవిస్తుంది దీని కారణంగా కాళ్లు చేతులు బల హీన పడటం చలనం తగ్గిపోవడం కొన్నిసార్లు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి ఇది కొన్ని బాక్టీరియల్ వైరస్ ద్వారా సంక్రమిస్తుంది. కలుషితమైన ఆహారం, నీరు త్రాగడం వలన వచ్చే అవకాశం ఉందన్నారు.

**లక్షణాలు**

చేతులలో కాళ్లలో నిస్సత్వ కాళ్ల నుండి చేతులకు తిమ్మిర్లు వ్యాపించడం, తీవ్రమైన నరాల నొప్పి నిలబడడం నడవడం కష్టంగా ఉండటం

**చికిత్స**

ప్లాస్మా ఎక్స్చేంజ్ థెరపీ, ఇమ్యునో గ్లోబన్ థెరపీ వంటి పద్ధతులు ఉపయోగిస్తారు, ప్రాథమిక దశలోనే గుర్తిస్తే దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు

**తీసుకో తీసుకోవలసిన జాగ్రత్తలు**

మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి, చేతులు శుభ్రంగా కడుక్కోవాలి,
పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి, కాచి చల్లార్చిన నీరు ద్వారా నివారించవచ్చు అని తెలియజేశారు. పైన తెలిపిన లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించమని కోరారు.

## విద్యార్థిని పట్ల ఉదారత చూపిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోయిన విద్యార్థిని వేమినేని వెంకట వసంత కు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తక్షణమే 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మంగళవారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజర య్యారు. కంటి అద్దాల పంపిణీ కార్యక్ర మంలో అద్దాలు తీసుకోవడానికి వచ్చిన వెంకట వసంత ను జిల్లా కలెక్టర్ అమ్మా ఈరోజు స్కూలుకు యూనిఫామ్ వేసుకుని రాలేదు ఎందుకని అడిగారు వెంటనే విద్యార్థి బాపట్లలో అగ్నిప్రమాదంలో తమ ఇల్లు కాలిపోయిందని వేసుకోవడానికి యూనిఫామ్ లేదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మనసు చలించిపోయి విద్యార్థిని వెంకట వసంత కు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్, రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సమావేశం



రేపల్లే మేజర్ న్యూస్: ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టబ్రధులు నియోజకవర్గ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారలో భాగంగా ఈనెల19 బుధ వారం సా 3.30 నిలకు రేపల్లె నియోజకవర్గ పట్టబద్రుల విస్తృత స్థాయి సమావేశం రేపల్లె వీరవల్లి ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని నాయకులు అనగాని శివ ప్రసాద్ మంగళవారం తెలిపారు.ఈ సమావేశమునకు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారధి, విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, వేమూరు,బాపట్ల శాసనసభ్యులు నక్క ఆనందబాబు, వేగేసిన నరేంద్ర వర్మ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు జంగా కృష్ణమూర్తి, రేపల్లె టిడిపి పరిశీలకులు ఎలినేటి రామస్వామి హాజరు కానున్నారని తెలిపారు. కావున ఈ సమావేశమునకు రేపల్లె నియోజకవర్గంలో పట్టభద్రులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు హాజరు కావలసిందిగా టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ తెలిపారు.

## జాగరూకతతో ఓటు వేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు అత్యంత జాగరూకతతో ఓటు వేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జె. వెంకట మురళి చెప్పారు. ఓటర్లు ప్రథమ ప్రాధాన్యతా ఓటును నమోదు చేయనట్లయితే వారి ఓటు చెల్లుబాటు కాదు. మంగళవారం ఓటింగ్ విధానం పై ఎన్నికల నిఘావేదిక వారు ప్రచురించిన కరపత్రాలను ఆయన కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఓటును అంకెలలో కాకు ండా, అక్షరాలలో నమోదు చేసినా కూడా ఆ ఓటు చెల్లు బాటు కాదని ఆయన వివరించారు. పోలింగ్ అధికా రులు అందజేసే వైలెట్ కలర్ స్కెచ్ పెన్నును మాత్రమే అంకెలు వేయడానికి ఉపయోగించాలి. ఒకే అభ్యర్థికి ఎదురుగా 1 లేదా 2 లను కూడా నమోదు చేసేటట్లు యితే అటువంటి ఓటు కూడా చెల్లుబాటు కాకుండా పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్ వో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గంగాధర్ గౌడ్,ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పి సి సాయిబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలి లో కూటమి ప్రభుత్వం బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదట(1)ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను డోర్ టు డోర్ తిరిగి అభ్యర్థించడమైనది ఆల పాటి రాజేంద్రప్రసాద్ గారి గెలుపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓమలుపు వారు విద్యాలయాలు స్థాపించి ఎందరికో విద్యాభ్యాసం చేసినటువంటి ఘనత వారికి ఉన్నది, అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే విద్యావంతులకు ఎంతో ఉపయోగకరం అభివృద్ధిలో తోడ్పాటు అని ప్రతి ఒక్క ఓటర్ ని అభ్యర్థించడమైనదని గ్రామసర్పంచి విష్ణు మొలకల శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమం లో లంకోజి మల్లేశ్వరరావు,జి పార్థసారథి,పట్టెల దాశ రధి, గోపాలం సుబ్బారావు,తోట వెంకటసుబ్బారావు మరియు తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల మనోవికాసానికి అంగన్వాడి ఇల్లు దోహదం



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు మనోవికాసంపై అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టించాలని సారించాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు.మంగళవారం బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఫౌండేషన్ లిట్రసీ, ఎఫ్ యిల్ ఎన్, ఇ సి సి ఇ కార్యక్రమాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులను నిర్వహ

## చీరాల డిప్యూటీ డిఈవోగా అద్దంకి ఎంఈవో గంగాధరరావు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఎంఈవో డి. గంగాధరరావుకు చీరాల డిప్యూటీ డిఈవో గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పాఠశాల విద్యసంచాలకులు వి.విజయకుమార్ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. 2023 జులై నుంచి అద్దంకి ఎంఈవో-1గా గంగాధరరావు పని చేస్తున్నారు. తాజా ఉత్తర్వుల మేరకు చీరాల డిప్యూటీ డిఈవో గా (పూ.అ.బా)గా కొనసాగనున్నారు.

# బాలల హక్కుల సంక్షేమ పరిరక్షణకు కృషి చేయాలి: కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ఆయన నిర్వహించారు. బాలల హక్కుల పరిరక్షణకు జిల్లాస్థాయిలో కమిటీ నియమించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.బాలలు, మహిళల సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణ అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ నాయకత్వంలో కమిటీ పని చేస్తుందన్నారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో స్నేహపూర్వక వాతావరణం కల్పించడం, సామాజిక భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రానైట్ పరిశ్రమలు, టెక్స్ టైల్స్, ఆక్వా పరిశ్రమలలో 18 సంవత్సరాలలోపు బాలలు పనిచేయరాదన్నారు. నియమించనున్న కమిటీ జిల్లాలోని అన్ని పరిశ్రమలలో తనిఖీలు చేయాలన్నారు. 14 సంవత్స రాలలోపు బాలలు బడిలోనే ఉండాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో బాలికలు పనిలో ఉండరాదన్నారు. పరిశ్ర మలు అభివృద్ధికి ఎంతో అవసరమని, తద్వారా నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. పరిశ్రమలతో ఉత్పాదకత మెరుగు పడుతుందన్నారు. తనిఖీల సమయంలో ఈ విషయాన్ని గుర్తించి నిబంధనలు, మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. బాలల సంరక్షణ కొరకు పనిచేస్తున్న సార్డ్, బచ్పన్ బచావో వంటి స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. పరిశ్రమ లలో కార్మికుల ప్రాణాలు సంరక్షణ చాలా ముఖ్యమ న్నారు.బాలల ఆరోగ్యం, హక్కుల పరిరక్షణ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. కొన్ని పరిశ్రమలలో అధికంగా శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయని, ఆ ప్రాంతంలో పనిచేసే వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి వెంకట శివ ప్రసాద్, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, కాలుష్య నియంత్రణ మండలి అధికారి, సార్డ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుజని, బచ్పన్ బచావో మేనేజర్ తిరుపతిరావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన దేవరకొండ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జాతీయ నాయకుడు దేవరకొండ రాము మండలంలో ఉన్న సమస్యలు తెలియపరు స్తూ వినతి పత్రం అందించారు. ముఖ్యంగా చీరాల మండలం బోయినవారిపాలెం, ఈపు రుపాలెం, స్వర్ణపురం గ్రామాల పరిధిలో ఉన్న గిరిజన భూములకి 1917 లో ఇచ్చినా రు, పట్టాలు పాస్ బుక్కులు ఇవ్వమని చీరాల ఆర్డిఓ, ఎమ్మార్వో కి విన్నపత్రం ఇచ్చి ఉన్నామని, ప్రభుత్వం నుంచి వచ్చే వసతులు మాకు లభించే లాగా మాకు పాస్ బుక్కులు ఏర్పాటు చేయమని, వెదుళ్ళపల్లి లో సుమారు 10 గ్రామాల లో కూరగాయలు, పూలు, సాగుబడి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, మరి కొంతమంది వ్యవసా య కూలీలు గా, భవన నిర్మాణ కార్మికు లుగా విధు లు నిర్వహిస్తున్నారని, వ్యవసా య పను లకు విద్యుత్ సమస్య లేకుండా చూడా లని, వెదుళ్ళపల్లి బేతపూడి గ్రామా లలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన సబ్ స్టేషన్ కొరకు డి ఈ కు అర్జీ ఇచ్చి ఉన్నామని ఇలా అనేక గ్రామ సమస్యలు తెలి యజేస్తూ ఇచ్చిన అర్జీ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సాను కూలంగా స్పందించి సమస్యలన్నీ నా దృష్టిలో ఉన్నాయని త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో దేవరకొండ రాము కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిబ్బందితో వార్డులు తనిఖీ చేసిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో మంగళవారం మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి పారిశుద్ధ్యం పై తనిఖీ చేశారు. తెల్లవారుజామున ప్యాడిసన్ పేట వద్ద, పటేల్ నగర్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టిని తనిఖీ చేసి వారికి పలు సూచనలు చేశారు. పారిశుధ్యం పెరుగుదలకు సంబంధించి శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ వార్డులలో డ్రైనేజీ పూడిక తీత పనులు వేగవంతం చేయాలన్నారు. దోమలు లార్వ అధికంగా ఉన్నందున డ్రైనేజీ ల నందు ఆయిల్ బాల్స్ ను తప్పనిసరిగా ఉంచాలన్నారు. దోమల నివారణకు వార్డులలో ప్రతిరోజు తప్పక ఫాగ్గింగ్ చేయాలన్నారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం విషయమై మాయాబజార్, వివేకానంద కాలనీలలో పర్యటించి అక్కడ ప్రజలునే నేరుగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. వివేకానంద కాలనీలో ఏర్పడిన లీకును పరిశీలించి త్వరితగతిన సరిచేయాలన్నారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. జమ్ములపాలెం రోడ్ లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ ని పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,అసిస్టెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణా, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# అర్జీలు పరిశీలించి నివేశన స్థలాలు మంజూరు చేయాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇళ్ల స్థలాలు కేటాయించాలని దరఖాస్తు చేసుకున్న పేద ప్రజల అర్జీలన్నీ పరిశీలించి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. సీపీఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో మంగళవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏటిగిరి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ నివాసయోగ్యం కొరకు పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నేటికి పూర్తిస్థాయిలో ఇంటి పట్టాలు ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి హోదాలో ప్రకటించిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల చొప్పున ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా ఇంటి నిర్మాణ సామగ్రి పెరిగిన ధరల దృష్టిలో ఉంచుకుని రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు కేటాయంచే ప్రదేశాల్లో వసతులు అన్నీ కల్పించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో వలసలు నివారించి గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘాలు చేసిన విజ్ఞప్తులకు స్పందించిన జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళిని జల్లి విల్సన్ , జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి కలెక్టర్‌కు ప్రభుత్వ యంత్రాగానికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పేదలు ఇళ్ల స్థలాలు టిడ్కో ఇళ్లు కేటాయింపులపై సీపీఐ పార్టీ చేపట్టిన కార్యక్రమం మార్చి నెల 15వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గసభ్యులు బక్కా వెంకటరామకృష్ణారెడ్డి, చిరమల ప్రకాష్‌బాబు, బత్తుల శామ్యూల్, జె.రత్నకుమారి, మేడా వెంకట్రావు, జేబీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలం లోని డిజిపేట పంచాయతీ బోడావుల దిన్నె, ఏ.కొత్తపల్లి గ్రామాల్లో మంగళవా రం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయా గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, సిబ్బంది కంది,వరి, జొన్న పంటలు పరిశీలించి తెగుళ్ల నివార ణకు పంటల అధికదిగుబడికి పలుసూ చనలు చేశారు.అనంతరం గ్రామంలో రైతులతో సమావేశమై ప్రభుత్వం వ్యవ సాయం రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అదేవిధంగా రైతులకు సులభతరంగా ప్రభుత్వ వ్యవసాయ పథకాలు మంజూరుకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయి ంచుకోవాలని అదేవిధంగా పంటల విషయంలో జాగ్ర త్తలు పాటిం చాలని ప్రభుత్వ వ్యవసాయ పథకాలు ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు వేసిన పంటలకు ఈపంట నమోదు తప్పనిసరిగా చేయిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఏఇఓ పి.శ్రీ నివాసులు, వ్యవసాయ సిబ్బం ది అనూ ష, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడు భోగిరెడ్డికి పితృ వియోగం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, బాపట్ల మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది భోగి రెడ్డి రమేష్ రెడ్డి తండ్రి భోగి రెడ్డి నాగేంద్ర రెడ్డి (90) మంగళవారం బాపట్ల ఎస్ ఎన్ పి అగ్రహారం శివాలయం ప్రక్కన గల వారి స్వగృహంలో కన్నుమూశారు. భోగి రెడ్డి నాగేంద్ర రెడ్డి బాపట్ల అగ్రికల్చర్ కాలేజీలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేసి రిటైర్ అయ్యారు. నేడు అంతిమ యాత్ర వారి స్వగృహం నుండి ప్రారంభం అవుతుందని వారి కుమారుడు రమేష్ రెడ్డి తెలియజేశారు.పలువురు తెదేపా నాయకులు, మాజీ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖులు చరవాణి ద్వారా న్యాయవాది రమేష్ కు సానుభూతి సంతాపం తెలియజేశారు.

## యోగి వేమన జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శివాలయం గుడి ఆవరణలో బండ్రెడ్డి రజని యోగి వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఆయన రాసిన పద్యాలు, శతకాలు గురించి చెప్పి భక్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఉద్యానవన పంటలపై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్



పొదిలి, మేజర్‌న్యూస్: ఉద్యానవన పంటలపై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఓయ్ గోపీచంద్ కోరారు. మంగళవారం మండలంలోని కుంచేపల్లి దాసల్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యాన శాఖలో అమలు చేస్తున్న కొత్త తోటల విస్తీర్ణ, ప్లాస్టిక్ మల్చింగ్ నీటి కుంటలు, యాంత్రికరణ మొదలగు వాటికి ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రిప్పు మరియు ఫర్టిగేషన్ పద్ధతులు పాటించడం వలన ఉద్యాన పంటల్లో తక్కువ ఖర్చుతో అధిక అధికారాన్ని పొందవచ్చుని చెప్పారు. అలాగే ఉద్యాన పంటలకు విచక్షణారహితంగా పురుగులు మందులు వాడకుండా ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని నీటి కుంటలు, దానిమ్మ తోటలను ఆయన పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. దర్శి ఏ డి ఏ కే బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైను లాబ్దిన్, ఏ ఈ ఓ అరుంధతి, హెచ్ఈఓ ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని సహాయ వ్యవ సాయ సంచాలకులు ఈ.నిర్మల కుమారి మంగళవారం వివిధ గ్రామాలలో సందర్శించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియ గురించి చాలా రకాలు సందేహాలు అడుగుతున్నా రని వాటిని రైతులకు అవగాహన చేయుటకు గ్రామ రైతులు అడిగిన ప్రశ్నలకు వివరంగా జవాబు ఇవ్వడం జరుగుతుందన్నారు. 11 అంకెల రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంలో ఎవరైనా రైతులు పొరపాటుగా నమోదు చేయించుకోలేక పోతే ఏమవుతుందని అనుకుంటే నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉందో రైతులకు కూడా రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుండి ఏమైనా పొందాలన్నా భూమి ఉన్న ప్రతి రైతుకు ఈ గుర్తింపు సంఖ్య తప్పనిసరి అన్నారు. అడ్రస్లకు సంబంధించి వివరాలను సులభరీతిలో తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.

## నిఘా నీడలో గ్రామాలు

యర్రగొండపాలెం,మేజర్ న్యూస్: ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వై. పాలెం సీఐ ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని అన్నారు .సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను నియంత్రించవచ్చని, పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను, అదుపు చేయవచ్చని, దొంగతనాల కు అడ్డుకట్ట వేయవచ్చు అని ,ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పెట్టుకోవచ్చన్నారు. నిఘా నేత్రల నీడలో నేరాల నియంత్రణ పై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.

సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరం చేయడానికి నేరస్తులు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారన్నారు. ఎక్కడ నేరం చేసిన సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తుపట్టవచ్చని ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పని చేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలో, కాలనీ లలో ప్రజలకు రక్షణగా సెక్యూరిటీగా 24x7 పనిచేస్తాయని తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలు దోహదం చేస్తాయని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి



పొదిలి, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి గట్టి కృషి చేయాలని ఏపీ భారతీయ జనతా పార్టీ మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ ఖలీఫాతుల్లా భాష కోరారు. ఏపీ భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర శాఖ తరపున వారికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ మేరకు ఆయన భారతీయ జనతా మజ్దూర్ సెల్ జాతీయ కార్యదర్శి ఎన్ ప్రశాంత్ కుమార్ తో కలిసి విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. భారతీయ జనతా మజ్దూర్ సెల్ జాతీయ అధ్యక్షులు ఆర్నబ్ చటర్జీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న భారతీయ జనతా మజ్దూర్ సెల్ ప్రతి కార్యకర్త ఎన్ డి ఏ కూటమి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థుల ఘన విజయానికి పాటు పడాలన్నారు. భారతదేశంలోని కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారిని సంఘటితం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పర్యటించి వాస్తవాలను జాతీయ అధ్యక్షులు ఆర్నబ్ చటర్జీ దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. కార్మికుల సామాజిక భద్రత కేవలం బీజేపీతోనే సాధ్యమని అలాగే నరేంద్రమోదీ ప్రభుత్వం ఈఎస్ఐసి ద్వారా దేశంలోని పద్నాలుగు కోట్ల మంది కార్మికులకు లబ్ది చేకూరిందని ఈపిఎస్ ద్వారా డెబ్బై లక్షలమంది పెన్షనర్లకు లబ్ది చేకూరిందని, అటల్ పెన్షన్ యోజన ద్వారా ఏడు కోట్లమంది చందా దారులకు మేలు జరిగిందన్నారు. జాతీయ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీఫాతుల్లా బాషా ఆలోచన, సహకారంతో ముందుకు వెళ్ళి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంకల్పంతో విశాఖలో దశాబ్దాల నాటి కల నెరవేరిందని అన్నారు. అలాగే నరేంద్ర మోదీ ఏపీకి ఎయిర్ పోర్టు, మినీ ఎయిర్ పోర్టు అమలు పెట్టే విధంగా అవకాశం దక్కిందన్నారు.

# పంట భూముల జోలికి రావద్దు: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామస్తులు సమావేశమై భారత్ పెట్రోలియం వారికి ఎట్టి పరిస్థితులలో భూములు ఇవ్వరాదని మంగళవారం తీర్మానించుకున్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు 6 వేల ఎకరాలు అవసరమా అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ నాయకులు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ చూపు మండలంలోని సముద్రతీర గ్రామాలపై పడిందని వేల ఎకరాలను భారత్ పెట్రోలియం వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నించటం అన్యాయమన్నారు. ప్రధానమంత్రి వత్తాసుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ మేఘాల మీద భూములు సర్వే చేయిస్తూ ప్రజల పొట్ట కొట్టాలని చూ స్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. త్వరలో మండల ప్రజలందరి సహకారంతో భారీ ఎత్తున ప్రజా ఉద్యమం చేపట్టబోతున్నామని ఆయన తెలిపారు. ప్రాణాలైనా అర్పిస్తాం కానీ భూములు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదులుకునే ప్రసక్తే లేదని చెప్పారు. ఉద్యోగాలు, నష్టపరి హారాలు వద్దని సస్యశ్యామలమైన పంట భూముల జోలికి రావద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అమరావ తిలో ప్రభుత్వం తీసుకున్న 30 వేల ఎకరాల్లో భారత్ పెట్రోలియం నిర్మించుకోవచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. ఒక సామాజిక వర్గాల వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని అక్కడ నిర్మించకుండా మండలంలో నిర్మించడం న్యాయంగా లేదని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాతాజీ రెడ్డి, అల్పూరి కృష్ణ రెడ్డి, షేక్ మాబు, మాజీ సర్పంచ్ సుబ్బారావు, గొల్లపోతు బ్రహ్మయ్య, డి.శ్రీనివాసులు సినిగే శ్రీనివాసులు, చుండూరు శ్రీనివాస చారి, గంజి కోటయ్య, పోటు కోటయ్య, కె.పెదకోటయ్య, బత్తల వీర రాఘవరెడ్డి, మావులూరి బాబు, పి.భాస్కర్, కె.కోటిరెడ్డి, మద్దెల శ్రీనివాసులు, సుదర్శన్, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానజ్యోతితో బోధన సామర్థ్యాల పెంపు: ఎంఈఓ



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తద్వారా వారిలో బోధన సామర్థ్యాలు పెంచి చిన్నారులకు అవి అందించే విధంగా కృషి చేస్తుందని ఎంఈఓ బొర్ర వెంకటరత్నం మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అంగన్వాడీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఐసిడియస్ సూపర్వైజర్ వసంతకుమారి అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి అనే కార్యక్రమం ద్వారా అంగన్వాడీలకు శిక్షణ తరగతులను ఆరు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణా తరగతులలో అంగన్వాడీలకు జాతీయ విద్యా ప్రణాళిక ప్రకారం బోధనా సామర్థ్యాలను పెంపుకు కావలసిన శిక్షణ ఇవ్వటం, సంబంధించిన శిక్షణ ద్వారా అంగన్వాడి విద్యార్థుల్లో ఏవిధంగా వారికి అవగాహన పరచాలో తెలియచేయటం, సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలియ జేశారు. కాబట్టి శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ శిక్షకులు ఇచ్చే శిక్షణను శ్రద్ధగా నేర్చుకుని, పరిశీలించి ఆ సామర్థ్యాలను విద్యార్థులకు అందించగలి గినప్పుడే ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్ఞాన జ్యోతి కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలియజేశారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను జ్ఞాన జ్యోతి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అందించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం అశ్విని కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి కెవి రమణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పొలం కలిగిన ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని 11 అంకెల గుర్తింపు సంఖ్యను పొందాలని మండల వ్యవసాయ అధికారి కెవి రమణ తెలిపారు. మంగళవారం హనుమంతపురం, నందనవనం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి.రమణ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా వారి పరిధిలోని రైతు సేవా కేంద్రంలో జరుగు రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొని వారి ఆధార్ ,పొలము ధృవీకరణ పత్రం, ఆధార్కు లింక్ అయినా ఫోన్ నెంబర్తో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్టర్ చేయించుకోవాల్సిందిగా కోరారు. పేర్లు నమోదు చేసుకోవడం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలు అలాగే రాయితీలను పొందుటకు వీలవుతుందని తెలిపారు. అనంతరం వేములపాడు, లింగంగుంట్ల, హనుమంతపురం, నందనవనం గ్రామాల్లో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. వీరితో పాటుగా గ్రామ వ్యవసాయ సహాయకులు కాశయ్య, ఏడుకొండలు, లక్ష్మి, సుప్రజ పాల్గొన్నారు.